SECUNDERABAD ANDHRA PRADESH
Office Three Lines—72886
Regd. No. H/SD-61
ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

స్టాండర్డ్	249 సెం. పి. వరకు	సెం. పి. 16	4.40
కంట్రాక్టు	250 సెం. పి.	12 శాతం	3.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అర్థశాసనాలు సెం. పి.			4.40
డిస్ప్లే, స్టాండర్డ్			36.00
కంట్రాక్టు 120 డిస్ప్లే 12 శాతం			27.50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-40	6-00	6-60
మూడు నెలలకు	16-20	18-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవీరోడ్, సికింద్రాబాద్-3 (ఆం.ప్ర.)

సంపుటి : 15 సంచిక 57 • సికింద్రాబాద్ 28—11—1974 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

అనుకున్న ప్రకారమే విశాఖఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తథ్యం

ఢిల్లీనుండి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి ప్రకటన: వ్యవసాయ రుణాలకై 12 కోట్లు సమకూరడం

హైదరాబాద్, నవంబర్ 27 (పి టి ఐ హిందూ)

విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో అపోహలకెవీ అవకాశం లేదనీ అనుకున్న మేరకు కర్మాగారం పూర్తయి తీరుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పునరుద్ఘాటించారు.

ఢిల్లీనుండి తిరిగిరాగానే విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి విశాఖ కర్మాగారం విషయంలో రాష్ట్ర ప్రజల ఆందోళన తమ దృష్టిలో ఉందనీ సమగ్రమైన ప్రాజక్టు నివేదిక తయారు చేయాలని అధికారులకు ఆదేశాలుకూడాఇచ్చినట్టు ఉక్కు వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశారని చెప్పారు

విశాఖ కర్మాగారం విషయంలో జాప్యానికి నిరసనగా కోస్తా ప్రాంతంలో విద్యార్థులు తరగతులు బహిష్కరిస్తున్న సంగతన ఆయన దృష్టికితేగా యీనెల 29న విజయవాడలో వి ద్యా ర్థి నాయకులతో చర్చలు జరుపనున్నామనీ, ఏదిఏమైనా అనుకొన్న మేరకు కర్మాగారం తయారయి తీరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాల్ని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్ర కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో రాష్ట్రంలోని వివిధ వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల్ని గురించి చర్చించామనీ స్వల్పకాలిక రుణాల క్రింద 12కోట్లరూపాయలను మంజూరు చేశారని అ ఋణాలు డిసెంబరు నెలాఖరులోగా సహకార వ్యాంకుల ద్వారా పంపిణీజరుగుతుందనీ ఆయన చెప్పారు

రాష్ట్రంలో ఈ ఏడాది అదనంగా పది లక్షల ఎకరాలలో రెండవ పంట పండించడానికై లేపట్టిన రబ్బీ వరి పంట కార్యక్రమంలో రైతులకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా తోడ్పడడానికై ఈ మొత్తాన్ని కేంద్రం మంజూరు చేసిందని చెప్పారు.

నాగార్జునసాగర్ గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి,అదనపు నిధుల సమిత్తం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో చర్చలు జరిపామనీ, ఈ సంవత్సరానికి వీడు కోట్ల రూపాయలు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందనీ చెప్పారు. వచ్చే ఏడాది నుండి బాకీనున్న నిధులు సమకూర్చగలమనీ, నాలుగు సంవత్సరాలలో నాగార్జునసాగర్ పూర్తి చేయగలమని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఆయన చెప్పాడు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిగురించి చెబుతూ ముఖ్యమంత్రి, కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ పాయ్‌కి రాష్ట్రంలోని పారిశ్రామికావసరాలను వివరించామనీ, కాంతూరు, ఎర్రకుంట్ల, ఆదిలాబాద్ సిమెంటు ఫ్యాక్టరీలకు కావలసిన భారీ యంత్రాలు కొనుగోలుకు ఆదేశాలిచ్చినట్టు కేంద్ర మంత్రి చెప్పారనీ ముఖ్యమంత్రి తెలియజేసారు. నల్లగొండలోని ఆమడాల కర్మాగారం, భద్రావలంవద్ద పేపరు కర్మాగారానికి అనుమతి పత్రాలు కూడా లభించాయని శ్రీ వెంగళరావు చెప్పారు.

నాగార్జునసాగర్‌వద్ద జనవరి 7,8,9 తేదీలలో నభోరా ప్రద్దతిలో శిక్షణా శిబిరాన్ని పదేశ్ కాంగ్రెస్ నిర్వహించగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వేడుకున్న ప్రకటించారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీదారువా యీ శిబిరాన్ని ప్రారంభించగలరనీ, ప్రదేశ్ కాంగ్రెసు కమిటి కార్యవర్గ సభ్యులు మంత్రులు పార్లమెంటు సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, కార్యదర్శి మరియు జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఆ వ్యా ని తులుగా శిబిరంలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలియ చేశారు

కాంగ్రెస్ పార్టీ మౌలిక విధానాలను గురించి హరిజన, గిరిజన, సంక్షేమ కార్యక్రమాలను గురించి ఈ శిబిరంలో చర్చలు జరుగగలవు

అభివృద్ధి, పరిశోధనలకై పారిశ్రామిక రంగంపై సెస్సు విధించే యోచన

తిరుపతి నవంబర్ 27 (పి టి ఐ)

అభివృద్ధి పరిశోధన సమిత్తం పారిశ్రామిక రంగంపై సెస్సు విధించాలని ప్రతిపాదించాలని యోచిస్తున్నట్టు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ ప్రకటించారు

పరిశ్రమ పరిశ్రమ వ్యవహారాలతీయ పరిశోధనా సంస్థ 27వ స్థాపనోత్సవంలో పసంగిస్తూ పరిశ్రమలలో పరిశోధనా, నూతన సమానాల నిర్మాణం అభివృద్ధి కృషికి ఈ సెస్సును వినియోగించడం జరగగలదని ఆయన అన్నారు

మన పారిశ్రామిక ఉత్పాదనను మెరుగుపరచడానికి అవసరమైన సాంకేతిక స్వయం సమృద్ధిని సాధించడానికి ఈ పథకం తోడ్పడగలదని ఆయన అన్నారు. త్వరితగతిన మార్పు చెందుతున్న అంతర్జాతీయరంగంలో సాంకేతికంగా కూడా పోటీకి మనకు ఈ ఏర్పాటు దోహదంచేయగలదని ఆయన అన్నారు

ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో పరిశోధనకు ప్రాముఖ్యం ఇస్తున్న ప్రాధాన్యం దృష్ట్యా సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు పారిశ్రామిక ఉత్పాదనను పెంచే కృషి చేయాలని ఆయన అన్నారు.

దిగోగార్షియాస్థావరం విస్తరణకు నిధులకోత

సెనేట్ కమిటీ చర్చ

వాషింగ్టన్, నవంబర్ 27 (పి టి ఐ)

హిందూ మహాసముద్రంలోని దిగోగార్షియా స్థావరం విస్తరణకు అమెరికా పతినిధులు సభ గత మంగళవారం అవసరమైన నిధులు మంజూరు చేయగా సెనేట్ రక్షణ వినియోగ వ్యవహారాల కమిటీ స్థావరానికి నిధులను పూర్తిగా కోతపెట్టేసింది.

భారత, పాకిస్తాన్ అధికారుల చర్చలలో "పురోగతి"

న్యూఢిల్లీ నవంబర్ 27 (పి టి ఐ)

భారత, పాకిస్తానీల మధ్యవర్తిత్వ జాతీయ, పాకిస్తానీల ప్రధానమంత్రుల పునరుద్ధరణ సమస్యపై అధికారుల స్థాయి చర్చలలో నేడు "బాగా పురోగతి" సాధించారు పరస్పర చర్చలలో "సత్ఫలితం దేకూరగలదని" ఆశిస్తున్నట్టు నేటి సమావేశానంతరం హైకమిషనర్ ప్రతినిధివర్గ నాయకుడు అయిజాజ్ అహమద్ పకటించాడు

నేటి ఉదయం ఉభయదేశాల ప్రతినిధి వర్గాలు పరస్పర వాణిజ్యంపై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను తొలగించవలసిన అవసరాన్ని గురించి చర్చించాయి ఉభయులకు అవసరమైన, మిగులు వస్తువులను పరస్పరం ఎగుమతి చేసుకొనే విషయం వారు చర్చించారు

రెండు దేశాల ప్రతినిధివర్గాలవారు భారత వాణిజ్యశాఖ మంత్రి శ్రీ శంకరదయాళ్ శర్మ ను కలుసుకొన్న సందర్భంలో చర్చల పురోగతి గురించి శ్రీ అహమద్ వివరించాడు

ఆయా ప్రత్యేక ప్రతిపాదనలపై అధికారులు నేటి మధ్యాహ్నం మరో రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

శనివారంనాడు ముగియనున్న ప్రస్తుత చర్చలు సత్ఫలితాలకు దారితీయగలవని ఉభయ బృందాలతో మాట్లాడుతూ శ్రీ భట్టోపాధ్యాయ అభిప్రాయం ప్రకటించారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వై. బి. షా మాట్లాడుతూ ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరం తోడ్పడ గలిగినవనీ, ఈలక్ష్యమే వాణిజ్య సహకారాలను పెంపొందించుకోవడానికి దోహదకారిగా గలదని ఆయన అన్నారు,

తమకు ధరల పెరుగుదల, విదేశాల నుండి దిగుమతి చేసుకోవలసిన వస్తువులకై ఎక్కువ పెరుగుదలవల్ల ఉభయదేశాలు ఎదుర్కొంటున్న చిక్కులను, వాణిజ్య సంబంధాల పునరుద్ధరణవల్ల కలిగే ప్రయోజనాలను పాక్ ప్రతినిధివర్గ నాయకుడు ప్రస్తావించినట్టు తెలుస్తున్నది.

నేటి చర్చలు "స్నేహ, సామరస్య వాతావరణంలో జరిగినట్టు" అధికార పకటన పేర్కొంటున్నది

సీమా ఒప్పందం అదర్శాలలో వివిధ సమస్యలను వారు చర్చించారు.

హెయిలీ సెలాసీకి మరణశిక్ష?

తెహరాన్, నవంబర్ 27 (యు పి ఐ)

పదచ్యుతుడైన ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీకి సైనిక పాలకమండలి మరణశిక్ష విధించిందనీ, ఏక్షణంలోనైనా అది అమలు జరువవచ్చునని "అల్‌నహార్" పత్రిక నేడుపేర్కొన్నది.

మరణశిక్ష అమలు జరపడానికై ఇథియోపియా రాజధాని అడిస్ అబాబానుండి 50 మైళ్ళదూరం పట్టణానికి సెలాసీని తీసుకుపోయారని తెహరాన్‌లో పశ్చిమ దేశాల దౌత్యవర్గాల ద్వారా తెలిసినట్టు ఆ పత్రికా పేర్కొన్నది

ఇథియోపియాలో పలువురి కాల్చివేతపట్ల సమితి ఆందోళన

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 27 (రాయిటర్)

ఇథియోపియాలో అనేక మంది తిరుబాటుదారులను కాల్చివేయడంపట్ల ఐక్యరాజ్య సమితి ఆందోళన వెలుబుచ్చుతున్నదని సమితి పధాన కార్యదర్శి కుర్ట్ వాల్డ్‌హైమ్, ఇథియోపియాలో అధికారం హస్తగతం చేసుకున్న సైనిక మండలికి ఒక కేబుల్ పంపారు

పగలా రేబెల్యూల ప్రాణాలు కాపాడాలని ఆయన సైనిక మండలికి విజ్ఞప్తి చేసారు.

బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య 24కు పెరుగుదల

మధురై, నవంబర్ 27 (పి.టి.ఐ)

నిన్నమధురై నుండి కొడైకెనాల్‌కు వెడుతున్న బస్సుకు సంభవించిన ప్రమాదంలో మృతులసంఖ్య 24కు పెరిగింది.

ఆల్విన్స్‌లో 1975 సెప్టెంబరునుండి స్కూటర్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి.టి.ఐ.)

హైదరాబాద్ ఆల్విన్ మెటల్‌వర్క్స్‌లో స్కూటర్ల ఉత్పత్తి 1975 ఆగస్టు-సెప్టెంబర్‌లో ప్రారంభం కాగలదని భావిస్తున్నట్టు శ్రీ ఎ. పి. జార్జి నేడు లోక్‌సభలో తెలిపారు

ఆరంభంలో సాలీనా 12వేల స్కూటర్ల ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని 1976జూలైకల్లా సాధించవచ్చు. సాలీనా 24 వేల స్కూటర్ల ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని 1977 జూలైకల్లా సాధించగలరని భావిస్తున్నారు

కత్తి పోటువల్ల యువకుని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27

నేడు సాయంత్రం ఇక్కడ సికింద్రాబాద్ మహాకాళి బజార్‌లో పద్దెనిమిదేళ్ళ యువకుడు రాములును ఎవరో జాకుతో పొడిచి చంపారు

మంత్రులపై హక్కుల తీర్మానం విషయమై వచ్చేవారం రూలింగ్

లోక్‌సభలో స్పీకర్ థిల్లాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి.టి.ఐ.)

దిగుమతి లైసెన్సుల వ్యవహారంలో నలుగురు కేంద్ర మంత్రులపై ప్రతిపక్షాల హక్కుల తీర్మానాలను ప్రవేశపెట్టడానికి అనుమతించడమా లేదా అనే విషయంపై వచ్చేవారం తీర్పు వెలువరానని లోక్‌సభ స్పీకర్ శ్రీ జి ఎస్. థిల్లాన్ నేడు సభలో ప్రకటించారు.

మాజీ హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ప్రస్తుత హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వాణిజ్య మంత్రి శ్రీ డి, పి చట్టోపాధ్యాయ, న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేలపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టనున్న సభాహక్కుల తీర్మానాలు దిగుమతి లైసెన్సుల వ్యవహారంపై సి.బి.ఐ. నివేదికను సభకు సమర్పిస్తామని ఇదివరలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పుడు భంగపరుస్తున్నదని ఆరోపిస్తున్నాయి.

ఈ విషయమై గత బుధవారం లోక్‌సభలో ప్రారంభమైన చర్చ సభ్యులలో ఆగ్రహావేశాలను, గందరగోళాన్ని సృష్టించగా నేడు ప్రశ్నోత్తరాల సమయం నుండి మధ్యాహ్న విరామ సమయం మధ్యగల సుమారు గంటసేపు మరల గందరగోళం ఏర్పడింది

జనసంగ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయీ ప్రతిపక్షకాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, ఇతర ప్రతిపక్ష సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ మాజీహోంమంత్రి ప్రస్తుతం బోర్డుపోలియా లేని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ సభా హక్కులకుభంగకరంగా ప్రవర్తించారన్న ఆరోపణపై సభలో ప్రకటన చేయాలని పట్టుపట్టారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రగు రామయ్య కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేస్తుండగా ప్రతిపక్షాల కోర్కెనుబట్టి సభాహక్కుల మంత్రిగా పని చేసిన వ్యక్తి మారి పోయిన హోంమంత్రిగా కొనసాగుతూ ఉండి ఉండి కాబట్టి ప్రస్తుత హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయమై ప్రకటన చేస్తే సరిపోతుంది అన్నారు

ప్రతిపక్షాల నాయకులు అందుకు సమ్మతించలేదు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని స్పీకర్ శ్రీ జి. ఎస్. థిల్లాన్ అన్నారు

కమ్యూనిస్టు సభ్యులైన శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ, ప్రొఫ. ఎన్. ఇంద్రజిత్ గుప్తా మరో తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సి.బి.ఐ. నివేదికను సభకు సమర్పించాలా లేదా అనే విషయం నిర్ణయించడానికి స్పీకర్ అధ్యక్షతన పార్లమెంటరీ కమిటీని నియోగించాలని కోరారు. స్పీకర్ ఈ విషయంలో మాట్లాడుతూ సభలో ఇప్పటికే కొన్ని తీర్మానాలపై చర్చ జరుగుతున్నందువల్ల కొత్త తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి వీలు లేదు అన్నారు.

శ్రీయుతులు చటోపాధ్యాయ, ఎల్.ఎన్ మిశ్రాలపై సభా హక్కుల భంగాన్ని గురించిన తీర్మానాలను ప్రవేశపెట్టగా స్పీకర్ జి ఎస్ థిల్లాన్ వారికి కూడా పై జవాబే చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుడు ఆగ్రహంతో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయగా శ్రీ పీలూమోడీ అయనమాటల్ని 'నాన్‌సెన్స్" అన్నారు. శ్రీ స్టీఫెన్ దానినిరిప్పికొడుతూ "ఆయన మాట్లాడేది మరీ నాన్‌సెన్స్" అన్నారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ షఫీమ్ అహ్మద్ షమీమ్ మాట్లాడుతూ గత 8 రోజులుగా ఈవిషయమై సభలో చర్చిస్తూండడంవల్ల 10 లక్షలు ఖర్చయిందనీ, దిగుమతి లైసెన్సుల వ్యవహారానికి సంబంధించిన మొత్తం 28 లక్షలు మాత్రమేననీ, సి.బి.ఐ. నివేదికను పార్లమెంటుకు సమర్పించాలని ప్రతిపక్షాలు కోరే కోర్కెను సమ్మతించకుండా దబ్బను యిలా దుర్వినియోగం చేస్తున్నందుకు బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయం కొనసాగనీయడంలో స్పీకర్ కూడా బాధ్యులేననీ, సి.బి.ఐ. నివేదికను పార్లమెంటుకు సమర్పించాలా లేదా అనే విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకొనక పోవడమే ఇందుకు కారణమనీ ఆయన అన్నారు

మరో ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ

(మిగతా 2వ పేజీలో)

బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య 24కు పెరుగుదల

మధురై, నవంబర్ 27 (పి.టి.ఐ)

నిన్నమధురై నుండి కొడైకెనాల్‌కు వెడుతున్న బస్సుకు సంభవించిన ప్రమాదంలో మృతులసంఖ్య 24కు పెరిగింది.

ఎన్నికల సంస్కరణలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పిటిఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నేడుఎన్నికల సంస్కరణలు, గుప్తధనం వసూళ్ళ వల్ల ఎన్నికలప్రాగల ప్రభావంగూర్చి పరిశీలించడానికై ఒక కమిటిని ఏర్పాటు చేసినది.

పార్టీ సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై స్వల్పంగా చర్చ అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సూచనపై ఈకమిటిని ఏర్పాటు చేసారు.

శ్రీమతి సుభద్రాజోషి నిన్న పార్లమెంటు భవనంలో యువకునిఅరెస్టు సంగతననుగూర్చి ప్రస్తావిస్తూ ఇటీవలి కాలంలో ఇలాంటి సంగటనలు అధికమౌతున్నాయని అందువల్ల ఈసంగటనలతో సంబంధంకల వ్యక్తులకు కఠినశిక్ష విధించాలని అన్నారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గుప్తధనంవల్ల రాగల ప్రమాదాలనుగూర్చి మాజీ రాష్ట్రపతి స్వర్గీయడాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఎన్నడో హెచ్చరిక చేసారనిశ్రీ కృష్ణకాంత్ అన్నారు ఇది ఇప్పుడు అనేకరెట్లుగా పెరిగిపోయినదని ఒకొక్క అభ్యర్థి నిర్ణీత పరిమితిని అనేకరెట్లు మించి మూడు నాలుగు లక్షలదాకా ఖర్చుచేస్తున్నాడంటే ఈసొమ్మంతా ఎక్కడినుండి వస్తున్నదో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు రాజకీయ పార్టీలన్నీ పూర్తి జమాఖర్చులు వాయాలని వారి ఆదాయాలను బహిరంగంగా ప్రకటించాలని, ఎన్నికలవ్యయంపై పరిమితితొలగించాలని, నామినేషన్‌దాఖలు చేసిన తేదీనుండి ఒక్కవారం రోజులు మాత్రమే ఎన్నికల ప్రచారం జరగాలని కూడా శ్రీ కృష్ణకాంత్ సూచించారు

పశ్చిమ జర్మనీలో మాదిరిగా రాజకీయ పార్టీలు ఎన్నికలవ్యయంలో కొంతభాగాన్ని ప్రభుత్వం భరించాలని వోటర్ల జాబితాలు, పోస్టర్లువంటివి ప్రభుత్వ ముద్రణాలయాలలో ముద్రించి ఇవ్వవచ్చునని శ్రీసత్పాల్ కపూర్ శ్రీమతి ముకుల్ బెనర్జీ సూచించారు

గెలిచిన అభ్యర్థి ఎన్నికల వ్యయాన్ని మాత్రమే అదీ ఎన్నికల దరఖాస్తులువచ్చిన వెంటనే తనిఖీ చేస్తున్నారని, అతనిపై పోటీచేసిన అంతకన్నా ఎక్కువ మొత్తం ఖర్చుచేసినవారు తప్పించుకుపోతున్నారు శ్రీ ఎన్.సి. పరాశర్ అన్నారు

ఢిల్లీలో నేరాల సంఖ్య పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 26 (పిటిఐ)

కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో నేరాల సంఖ్య పెరిగినది 1966లో 22639 నేరాలు జరుగగా 1973 లో 40528 నేరాలు జరిగాయని దేశీయశాఖ ఉపమంత్రి శ్రీ మెహిషిన్ చెప్పారు. పోలీసులపై వ్యయంకూడా ఇదే కాలంలో దాదాపు రెట్టింపు అయినది

పారిశ్రామిక శాంతికి భంగం కలిగించే యజమానులపై రక్షణనిబంధనలక్రిందచర్యలు

రాష్ట్ర కార్మికమంత్రి అంజయ్య హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27

పారిశ్రామిక శాంతికి భంగం కలిగించేవారిశ్రమలు, వ్యాపార సంస్థల యజమానులు తదితరులపై కార్మిక రక్షణ నిబంధనలు ఉపయోగించడానికై ప్రభుత్వం వెనుకాడబోదని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య హెచ్చరిక చేశారు

"బి-ఆఫ్" పత్రికలకడం, ఇతర చర్యలద్వారా కార్మికులను వేధించే యజమానులు ఫ్యాక్టరీలను లేదా సంస్థలను స్వాధీనం చేసుకోవడానికై ప్రభుత్వం తగిన ఏర్పాటు చేయగలదని ఆయన నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో పకటించారు.

పారిశ్రామిక శాంతికి పరిశ్రమల శీఘ్రతరాభివృద్ధికి, కార్మిక సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్రప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని ఆయన పునరుద్ఘాటించారు. పారిశ్రామిక వివాదాలను మధ్యవర్తులద్వారా, సంహామండలులద్వారా పరిష్కరించడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని శ్రీ అంజయ్య చెప్పారు. ఒకవేళ ఈప్రయత్నాలు ఫలించకపోయినట్టయితే ప్రభుత్వం తనకు తానుగా కార్మికుల వేతనాలు హెచ్చించి, వాటిఅమలుకు రక్షణనిబంధనలను ఉపయోగించగలత్నం ఆయన వివరించారు. ప్రతి పరిశ్రమకు కూడా సలహా మండలులను ఏర్పాటుచేస్తారని ఆయన అన్నారు

రక్షణ నిబంధనలు ఉపయోగించినట్టయితే ఉభయ పక్షాలవారు ప్రభుత్వ నిర్ణయాన్ని శిరసావహించ వలసి ఉంటుంది ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బాధితులకు వెళ్ళే అవకాశంకూడా ఉందని శ్రీ అంజయ్య పేర్కొన్నారు

వ్యవసాయ కార్మికులు, గీతపారిశ్రామికులు, నేత కార్మికులు, బీడీ కార్మికులు, దుకాణాలసిబ్బంది అలాన్యానికి గురిఅయిన ఇతర కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వం చూస్తూ ఊరుకోజాలదని కార్మిక మంత్రి స్పష్టం చేసారు

సిమెంటు పరిశ్రమతోసహా ఇతరకొన్ని

(మిగతా 2వ పేజీలో)

చైనా 'నిర్యుద్ధసంధి' ప్రతిపాదనకు రష్యా నిరాకరణ

మాస్కో, నవంబర్ 27 (పి.పి ఐ)

రష్యాతో సామరస్య సాధనకు అనువుగా పేకింగ్ విధానంలో మార్పు వచ్చినదనే ఊహాగానాలకు దారితీసిన చైనా 'నిర్యుద్ధ సంధి' ప్రతిపాదనను వంచనాత్మకమైనదిగా అభివర్ణిస్తూ సోవియటు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ నిన్న ఆ ప్రతిపాదనను త్రోసిపుచ్చారు.

అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా చైనా చేసిన ఆ ప్రతిపాదనను బ్రెజ్నేవ్ స్పష్టంగా ఉదహరించనప్పటికీ, దానిని దృష్టిలో పెట్టుకొని ఆ విషయం అప్పారనేది స్పష్టం

సరిహద్దు సమస్యలపై చర్చలు ప్రారంభించడానికి 'వివాదగ్రస్తమైన ప్రాంతాల' నుండి సేనల ఉపసంహరణ జరగాలనే షరతు విధించిందని సోవియట్‌మంగోలియా రాజధానిలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు సంబంధాల మెరుగుదలకు చైనా సిద్ధపడుతున్నట్టుగా పైకి కనిపించినప్పటికీ ముందు షరతు విధించినదని ఆయన వివరించారు.

అది మాస్కోకు ఏ మాత్రం అంగీకారయోగ్యం కాదనేది స్పష్టం అందుకే దానిని త్రోసిపుచ్చుతున్నామని బ్రెజ్నేవ్ అన్నారు

ఆసియా రాజ్యాల సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇండియాను ఆయన శ్లాఘించారు

ఆసియా దేశాల సమష్టి భద్రతా ఏర్పాట్లకు అడ్డు వస్తున్న అంశాలను ప్రస్తావిస్తూ "జాతీయమత వైరుధ్యాలు పరస్పర అనుమానులు అవసమ్మతాలే" అడ్డంకులని ఆయన అన్నారు.

దేవాలయం చోరీకేసులో ముగ్గురు లంబాడాల అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27

కంటోన్మెంటు ప్రాంతంలోని టోయిన్ పల్లిలోని ఒక దేవాలయంలో చోరీచేసిన ముగ్గురు లంబాడాలను నిన్న మధ్యాహ్నం అరెస్టుచేశారు

దేవాలయంలో అపహరించిన వస్తువులు గుడిగంటలు,దీప స్తంభాలు, పూజాపాత్రలు వేగంబజారులో విక్రయించడానికి వెళ్ళగా వీరిని పట్టుకున్నారు. దొంగిలించబడిన ఈ సామగ్రి విలువ నాలుగువందల రూపాయలుంటుంది.

రైల్వే ఆస్పత్రిలో మహాదేవన్ చికిత్స పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27

నత్రకెల్‌వద్ద జరిగిన రైల్వేవారి మినీ బస్సు ప్రమాదంలో గాయపడిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేకరి జి. మహాదేవన్ చికిత్స పూర్తి అయినందున లాలాగూడా రైల్వే ఆస్పత్రి నుండి ఆయనను ఇంటికి పంపించి వేశారు

దక్కన్ క్రానికల్ న్యూస్ ఎడిటర్ జి వి కె. మూర్తికి ఇంకా చికిత్స పూర్తి కాలేదు.

'సెర్చిలైట్'కు బీహార్ ప్రభుత్వ వాణిజ్య ప్రకటనలు తిరిగి జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి టి.ఐ)

ప్రెస్ కౌన్సిల్ నిర్ణయాల అనంతరం బీహార్ ప్రభుత్వం, 'సెర్చిలైట్' 'ప్రదీప్' పత్రికలకు తిరిగి అర్డర్ బుక్ మెంట్లు ఇస్తున్నదని లోక్‌సభలో నేడు సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీరసిన్హావెప్పారు

డిబ్యూన్ పత్రికకు అర్డర్ బుక్ మెంట్లు ఇస్తున్నట్టు హరియానా ప్రభుత్వం తెలియ చేసినది

'మదర్‌లాండ్' పత్రికకు 1972 ఫిబ్రవరి నుండి కేంద్ర ప్రభుత్వపు వాణిజ్య ప్రకటనలను విడుదల చేస్తున్నామని ఆయన చెప్పారు.

మరి 3 నెలల్లో తిరిగి భారత, పోర్చుగల్ దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి టి ఐ.)

భారత, పోర్చుగల్ మధ్య మరి కొంత లేక మూడు నెలలో దౌత్య సంబంధాల పునరుద్ధరణ సంభవం

పోర్చుగీస్ విదేశాంగమంత్రి డాక్టర్ మారియా సోర్ప్ వచ్చేనెల మూడవవారంలో ఇక్కడకు వచ్చినప్పుడు ఆ పునరుద్ధరణ ఏర్పాట్లకై నిర్ణయం జరుగుతుంది.

రేపు సంపూర్ణ చంద్ర గ్రహణం

హైదరాబాద్ నవంబర్ 27

ఎల్లుండి (శుక్రవారం) రాత్రి వేళం అంతటా సంపూర్ణ చంద్రగ్రహణం కనిపిస్తుంది.

పంచాంగం

గురువారం-నవంబరు 28

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సరం కార్తీకశుక్ల చతుర్దశి రాత్రి గం 10-02 నిం॥ వరకు తదుపరి పూర్ణిమ. తరజి మధ్యాహ్నం గం 3-09 నిం॥ వరకు. తర్వాత కృత్తిక నక్షత్రం రాత్రి గం. 2-51 నిం॥ నుండి గం. 4-25నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ గృహ వసతియందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరింగం:- వెండి బంగారములు స్థాతులు, షేర్ల ధర హెచ్చును. మానెలు, తూనెగింజలు పత్తి, జనపనార యథా శుభముగా నుండును.

ఆంధ్రభూమి
గురువారం, నవంబర్ 28

ఒకే రక్షణ మార్గం

**దిగుమతి లైసెన్సుల కుంభకోణం ఉపాఖ్యానం పార్లమెంటులో నిర్విరామంగా నలుగుతున్నది:- చూస్తున్నవారికి ఈ విషయాని కొక భరతవాక్యం అంటూరాదా అనిపిస్తున్నది.- పార్లమెంటులో తర్కములు, వివాదాలు, హక్కుల తీర్మానాలు పాయింట్ ఆఫ్ ఆర్డర్లు:- పార్లమెంట్ సమయం చాలావరకు వీటికోసమే ఖర్చవుతున్నది:- పాలకవర్గానికి ఇబ్బంది. ప్రతిపక్షాలకు నిస్పృహ:- మంగళకరంగానాడు లోకసభ చర్చలో జోక్యం చేసుకొంటూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రతిపక్షాల వారికి ఒక విజ్ఞప్తి చేసారు:- మొండితనాన్ని, నిగ్రహాన్ని పాటించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య నిర్వహణలో తోడ్పడ వలసిందన్నారు:- ప్రధాని అభ్యర్థన నిరాక్షేపణీయమైనది:- పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని సక్రమంగా పనిచేయనివ్వాలంటే ఒక్కటే మార్గం:- దాన్ని సక్రమంగా పనిచేయనివ్వాలి:- ప్రధాని ప్రతి పక్షాలవారి సహకారాన్ని కోరారు:- అదానప్రదానాలు రెండూ ఉన్నవాడే సహకారం అనేమాటకు అర్థం వస్తుంది:- ఈ దిగుమతి లైసెన్సుల వ్యవహారం బైటపడిన క్షణం నుండి ప్రభుత్వం విచిత్రంగా ప్రవర్తించి ఎక్కడికక్కడే దాపరికం కోసం తంటాలు పడుతున్నదిగాని, తెరవెనుక కథ ఏమిటో సూటిగా ప్రజలకు తెల్పడం లేదు - అందువలననే ప్రతిపక్షాలవారు మొత్తం కూపీ లాగాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నారు:- వాళ్లదారికి అడుగడుగునా అడ్డం వస్తున్నది ప్రభుత్వం:- దేశంలో ప్రతిపక్షాలనేవి లేకపోతే కాంగ్రెస్ పాలకులకు ఎంతో హాయిగా ఉంటుందిగాని పార్లమెంటరీ ప్రజాస్వామ్యమాత్రం కన్నుమూస్తుంది:- అలాంటి ఏర్పాటే కాంగ్రెస్ పాలకులకు కావలసి ఆ సంగతిదెప్పేసి ఆ కాస్త ఏర్పాటుచేస్తే బాగుంటుంది:- వాళ్ళను నివారించే శక్తి నేడు ఎవరికీ లేదు:- పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కావాలనుకొంటే మాత్రం ప్రతిపక్షాలను భరించి వాటి న్యాయమైన హక్కుల్ని మన్నించాలి:- లైసెన్సుల కేసు విషయంలో ప్రతిపక్షాల హక్కులకంటె విలువైన అంశాలు మరికొన్ని ఉన్నాయి:- అనినీతి నిఘాయితీలకు కనీసపు నైతిక విలువలకు సంబంధించినవి:- పాలకవర్గం వారు ఎటు తుంటి దాపరికమూ లేకుండా మొత్తం కథను బహిర్గతంచేస్తే ఇంతరభసకు ఆస్కారం ఉండేదికాదు:- సమాచారాన్ని సమగ్రంగా అందిస్తే పార్లమెంటు సమయం వృథాకాకుండా ఉండేది:- సి. బి. ఐ నివేదికను పార్లమెంటుకు సమర్పిస్తే వచ్చివచ్చే ప్రమాదం ఏదీలేదు:- ఆకాశం కృంగిపోదు. నక్షత్రాలు రాలిపోవు:- అడుగడుగునా ప్రతిపక్షాలవారిని అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నందువల్లనే అనుమానాలు ఎక్కువవుతున్నాయి ఇక్కడ రెండు ముఖ్యాంశాలు ఉన్నాయి:- వాటి గుణాత్మకమైన వ్యత్యాసాన్ని కప్పదాటు వేసి లాభం లేదు - సి. బి. ఐ. వాళ్ళు ఈ వ్యవహారంలో ఏది ఎలా జరిగిందో ఎవరెవరు ఏమి కేమిటి చేసారో అంతవరకూ మాత్రమే దర్యాప్తుచేసి కూపీలు లాగగలరు:- అంతేగాని అది అలా ఎందుకు జరిగిందో మోసం చేయడానికి తెరవెనుకనుండి సహాయం చేసిన అదృశ్య శక్తులేమిటో వెల్లడించే అవకాశం సి. బి. ఐ. వాళ్ళకులేదు. రెండో విషయమే అతి ముఖ్యమైనది గనుక మొత్తం కుంభకోణాన్ని వెల్లడిచేయాలని ప్రతిపక్షాలవారు భీష్మించారు:- ప్రభుత్వం ఇంత గొప్పగా ఎందుకు వ్యవహరిస్తున్నదో తెలుసుకోవాలని ప్రజలుకూడా కుతూహలపడుతున్నారు:- ప్రతిదీ రహస్యంగా ఉంచాలని ప్రభుత్వం ఇంతగా తంటాలు పడుతున్నదంటే బలీయమైన కారణాలేవో ఉండాలిగదా?

పార్లమెంటులో ప్రతిపక్షాలకు సంఖ్యాపరంగా కొద్దిగా బలం లేదు:- నాయమైన తమకోర్కెల్ని తీర్చడానికి ప్రభుత్వాన్ని లొంగదీసే శక్తి అంతకంటేలేదు:- అందువల్ల పాలకవర్గంమీద అదనపు నైతిక బాధ్యతపడింది:- పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలను శిరసావహించి, ప్రతిపక్షాల హక్కుల్ని అంగీకరించాలి:- ఇదివరకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరించినట్లు పస్తుతం మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బాల్యదశలోఉంది - మనసంప్రదాయంకాని ఒక వ్యవస్థను ఎరువుతెచ్చుకొని ఇక్కడ నెలకొల్పాము.. ఐతే, అధికారంలో ఉన్నవారి చర్యల్ని అదుపులో పెటగలిగే ఉపకరణలు ఇంతవరకు ప్రజలకు లభించలేదు:- మనది వర్ధమాన దేశం గనుక సంపన్న పాశ్చాత్యరాజ్యాలలో వలె ప్రజాస్వామ్య సంప్రదాయాలిక్కడ ఇంకా బలంగా వేళ్ళు తన్నుకోలేదు:- శక్తివంతమైన ప్రజాభిప్రాయం అనేది లేనేలేదు. ఉన్నకొద్ది మేరకు ఆ ప్రజాభిప్రాయాన్ని పాలకులు తిరస్కరించి విశృంఖలంగా ప్రవర్తించగలుగుతున్నారు:- పాలకవర్గంతో సమాన ఉజ్జీగా ఉండగలిగే ప్రతిపక్షం ఈ పాటికి ఏర్పడితే పరిస్థితులు మరొక విధంగా ఉండేవి:- వ్యవస్థకు అప్పుడు ఒక సమతూకంవచ్చేది అలాంటి అదృష్టమూ ఇంతవరకురాలేదు:- పోనీ మేధావి వర్గాల వారందరూ సంఘటితంగా నిలబడి ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దగలుగుతున్నారా అంటే అదీలేదు:- పత్రికలకు స్వాతంత్ర్యంలేదు.- వాటిలో చాలాభాగం పాలకులు వంది మాగధులుగా వ్యవహరిస్తున్నాయి:- లేకపోతే పాలకులు కన్నెర్రజేసి అణచివేస్తారని భయం:- ఈ విధంగా ప్రజాస్వామ్య వికాసానికి కావలసిన ప్రాతిపదికలన్నీ తరువైనందున పాలకులు నిరంకుశంగా ప్రవర్తించగలుగుతున్నారు:- నైతికవిలువలను బాహాటంగా తిక్కరించి అధికారాన్ని యథేచ్ఛగా వినియోగించడంలోను

గోధుమ టోకు వ్యాపారం తిరిగి చేపట్టే ప్రతిపాదన

ప్రభుత్వానికి లేదని రాజ్యసభలో మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి.టి.ఐ)

పస్తుతం గోధుమ టోకు వ్యాపారాన్ని చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వానికి లేదని నేడు రాజ్యసభలో వ్యవసాయ ఇరిగేషన్ శాఖల సహాయమంత్రి ఎ. పి. షిండే తెలిపారు.

హెచ్. డి. మాలవీయ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఆహార సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని నిర్వహించడమే పరిష్కారమైతే ప్రభుత్వం అందుకు వెనుకాడబోదని కాని పలుమార్లు మన అనుభవాలు దీనికి భిన్నంగా ఉన్నాయని అదికాక ఇది సులభము అవరణ సాధ్యముకాదని తెలిపారు.

కొందరు కేంద్రప్రభుత్వ సివిల్ సర్వెంటులు రాష్ట్రాలకు వెళ్ళి పెద్ద భూస్వాములు తమ గోధుమ నిల్వలను ప్రభుత్వానికి విక్రయించరాదని సంఘాలు ఇచ్చారని కమ్యూనిస్టు సభ్యుడు నిరేన్‌గోష్ అనగా మంత్రి ఇది పూర్తిగా సత్యదూరమని మంత్రివర్గంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విధానాలను అమలు పరచడానికే కృషి చేస్తున్నారని అయినా నూటికి నూరుపాళ్ళు కృతకృత్యులు కాలేకపోతున్నారని అన్నారు

మహ్మద్ యూనస్ సలీమ్ (కాంగ్రెస్) కూడా చాలామంది రైతులకు తమవద్దకల ధాన్యం నిల్వలను విక్రయించరాదని వానిని ఉంచుకుంటే ప్రభుత్వం జప్తు చేస్తానికన్నా ఎక్కువధర వస్తుందని తెలిపారని ఫిర్యాదు చేశారు.

టోకు వ్యాపారస్తులు 60 లక్షటన్నుల గోధుమను సేకరిస్తామని హామీ ఇచ్చారు కదా! అని హార్గరెడ్ అల్వా ప్రశ్నించగా వ్యాపారస్తులు అంతకన్నా ఎక్కువ మేరకే గోధుమను సేకరిస్తామని అన్నారని కాని పరిస్థితి దానికి భిన్నంగా ఉన్నదనిమంత్రి షిండే సమాధానమిచ్చారు.

దేశంలో గోధుమపండే ప్రధాన రాష్ట్రాలయిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో తమను ధాన్యాన్ని సేకరించనివ్వలేదనేది వర్తకులు తెలిపే కారణాలలో ఒకటని రాష్ట్రప్రభుత్వాలేమో వర్తకులు మార్కెటుకు వెలువలకూడా పనిచేశారని ఫిర్యాదు చేశాయని మంత్రి అన్నారు.

ధరలు తగ్గడానికై ప్రభుత్వం కోటన్నుల ఆహార ధాన్యాలను ప్రభుత్వ పంపిణీ వ్యవస్థద్వారా విక్రయింప చేస్తున్నారు:- పార్టీ స్వప్రయోజనాలు, దేశ శ్రేయస్సు రెండూ ఒకటేనని ప్రజల్ని మభ్యపెట గలుగుతున్నారు:- వారిలో అపహాస్యం పెరిగి అహంభావం విజృంభించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని వక్రగతిలో నడిపించ గలుగుతున్నారు

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సజావుగా కొనసాగాలని పాలకులు నిజంగాఉంటే తమవంతు కర్తవ్యాన్ని వాళ్లు సక్రమంగా నిర్వర్తిస్తే అంతేచాలు:- దిగుమతి లైసెన్సుల వ్యవహారం ఒక్కటే కాదు:- ఏ విషయంలోనైనా నైతికంగా ఏది అవశ్యకమో దాన్ని నెరవేర్చాలి:- పార్లమెంటులో మొన్న ప్రధాని మాట్లాడుతూ అత్యల్ప సంఖ్యా పక్షంవారు అవసరాన్ని మించిన దుమారంలేపి, పార్లమెంట్ సమయాన్ని వృథాచేస్తున్నారన్నారు:- యథార్థాన్ని అలా మార్చి పధాని దెప్పడం దేశ దురదృష్టం:- ప్రతిపక్షాల కనీస హక్కులనుకూడా తృణీకరించే సరికి వాళ్ళకు మార్గం తోచక కేకలు వేస్తున్నారు:- నిజానికి ప్రభుత్వం మొండి పట్టుదల వల్లనే పార్లమెంట్ సమయం వృథా అవుతున్నది:- అడిగిన సమాచారాన్ని సక్రమంగా అందిస్తే ప్రతిపక్షాలవారు అల్లరి చేయడానికి ఆస్కారంఉండదు కదా? ఆ పని చేయకుండా ప్రత్యర్థులమీద లేనిపోని అభాండాలు వేయడం దేనికి? "ధర్మో రక్షతి రక్షితః" అనే విశ్వజనీన ప్రాథమిక నైతిక సూత్రాన్ని పాలకులు ఇకనైనా మన్నిస్తే వాళ్ళకూ మంచిది దేశానికీ మంచిది.

కార్మికమంత్రి హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

పరిశ్రమలో కార్మికులను కాంట్రాక్టుపై నియమించే పద్ధతి రద్దు విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. సంవత్సరంపాటు పనిచేసిన పతి కార్మికుని ఉద్యోగాన్ని కూడా శాయం చేయాలని ఆయన అన్నారు.

విద్యుత్, బొగ్గు, ముడిపదార్థాలు, రైల్వే వాగన్లు, రవాణా వ్యవహారాలలో వివిధ పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యలకు పరిశీలించి, ఉత్పత్తిపెంచేందుకు రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయగలమని కార్మిక మంత్రి చెప్పారు. సమ్మెలు, లాకౌట్ల పరిస్థితినికూడా ఈ కమిటీ పరిశీలిస్తుంది.

"ఒక పరిశ్రమకు ఒకే కార్మిక సంగం" అన్నసూత్రానికి ఆయన మద్దతు పకటించారు. ఎనికలలో రహస్యబ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టడం ద్వారా బాహ్య కార్మిక సంగాలను ఏర్పాటును నివారించ వచ్చునని ఆయన సూచించారు.

కార్మిక నాయకులపై యజమానులు కక్ష సాధింపు చర్యలకు తలపడినట్లయితే ప్రభుత్వం సహించబోదని శ్రీ అంజయ్య హెచ్చరించారు.

కార్మిక సంగాలకు కార్యాలయ భవనాల నిర్మాణంలో ప్రభుత్వం తోడ్పడుతుందని ఆయన హామీ ఇచ్చారు.

కార్మికులలో స్త్రీలకు, పురుషులతో సమానంగా కూలీ చెల్లించాలన్న అంతర్జాతీయ కార్మికసంస్థ సిఫారసుల అమలుకు అవసర చర్యలు గైకొంటామని కార్మిక మంత్రి శ్రీ అంజయ్య హామీ ఇచ్చారు.

ఆయుర్వేద ఔషధాలపై పరిశోధనలు

కేంద్ర మంత్రి కరణ్‌సింగ్ సలహా

న్యూఢిల్లీ, నవంబరు 27 (హి.స)

అలోపతి వైద్యం ద్వారా కుదరని దీర్ఘవ్యాధులను నయం చేసేందుకు ఆయుర్వేద ఔషధాలు కనిపెట్టాలని ఇందుకు దేశంలోగల ఆయుర్వేద వైద్యులందరూ పరిశోధనలు జరుపాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నిన్న కోరారు.

"రక్తపు పోటు"పై సెమినార్‌ను ప్రారంభిస్తూ శ్రీ కరణ్‌సింగ్ దేశీయ వైద్య పద్ధతులైన ఆయుర్వేదం, యునాని సిద్ధ,యోగ, ప్రకృతివైద్యాలలో విస్తృత పరిశోధనలు జరపడానికి ఒక జాతీయ సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

ఆయుర్వేద వైద్యానికి దేశంలో కోల్పోయిన స్థానాన్ని పునః ప్రతిష్ఠించడానికి వైద్యులు కృషి చేయాలని ఆయన కోరారు.

ఆయుర్వేదాభివృద్ధికి ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అభిరుచిని ప్రకటించి శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సభకు దేశం నలుమూలల నుండి 800 మంది వైద్యులు హాజరయ్యారు.

స్టేట్ బ్యాంక్‌లో ఏడు బ్యాంకుల లీనీకరణ ప్రతిపాదన

హైదరాబాద్, నవంబర్ 27 (హా.స)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు గల 7 అనుబంధ బ్యాంకులను మిళితంచేసి ఒక స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆలోచిస్తోందని అఖిల భారత స్టేట్ బ్యాంక్ సూపర్‌వైజింగ్ సిబ్బంది సంగ అధ్యక్షుడు శ్రీ పి. కోటయ్య తెలిపారు.

ఆయన ఒక పత్రికా ప్రకటనవేస్తూ హైదరాబాద్, మైసూర్, తిరువాన్కూర్, సౌరాష్ట్ర, ఇందోర్, పాటియాలా, బికనీర్ స్టేట్ బ్యాంకులను 1959 లో పార్లమెంటులో వేసిన చట్టంప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం క్రింద తీసుకరానున్నారని తెలిపారు.

ఈ బ్యాంకుల కలయికతో ఇతర జాతీయంచేయబడినబ్యాంకుల కన్నిటికంటె స్టేట్ బ్యాంకు అతి పెద్ద దవగలదని దేశంలో రిజర్వుబ్యాంకు తరువాత ద్వితీయ స్థాన మాక్రమించ గలదని ఆయన అన్నారు.

ఈ ఏడు బ్యాంకులు ప్రస్తుతం 1750 బ్రాంచీలతో 6750 కోట్ల రూపాయల డిపాజిట్లతో నడుస్తుంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన 8250 శాఖలతో రు. 2550 కోట్ల డిపాజిట్లతో నడుస్తున్నదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 27 (హి. స)

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఢిల్లీనుండి తిరిగివచ్చిన అనంతరం నవంబర్ 28న రైలులో బయలుదేరి విజయవాడ వెళ్లారు. 29న గుడివాడలో మహిళా మండలి రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తారు భటపెనుమరులో సహకారసంస్థ గోదాముల నిర్మాణానికి శంకుస్థాపనచేస్తారు కూచిపూడిలో హరిజనులకు పట్టాలను అందనిస్తారు. చల్లపల్లిలో బహిరంగసభలో ప్రసంగించిన అనంతరం ఆయన కట్టుదారుల సభలో పాల్గొంటారు. అనంతరం పాతశాల భవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు. అక్కడినుండి విజయవాడ వెడతారు

నవంబర్ 30న రేపల్లె సందర్శించి మెడికల్ అసోసియేషన్‌హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు జల్లిపల్లి సందర్శించిన అనంతరం నగరంలో కాలేజి ఆడిటోరియంకు శంకుస్థాపన చేస్తారు. కళాశాల విద్యార్థుల సంగాన్ని ప్రారంభిస్తారు.

నవంబర్ 1న రాజధానికి చేరుకుంటారు

ప్యారడైజ్ థియేటర్ వద్ద టాక్సీ స్థాండు ఏర్పాటుకై ఆటో డ్రైవర్ల అభ్యర్థన

సికిందరాబాద్, నవంబర్ 27

సికిందరాబాద్ ప్యారడైజ్ థియేటర్ ముందుగల విద్యుచ్ఛక్తిబోరు సబ్-స్టేషన్ కార్యాలయం వద్దను, నగరంలోని ఇతర కీలక ప్రదేశాలలోను టాక్సీస్థాండులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇదివరకు ఇక్కడ ఏర్పాటైన ఆటోరిక్షా డ్రైవర్ల సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

ఆటోరిక్షా డ్రైవర్లకు అడ్డెకొనుగోలు పద్ధతిపై ఆటోలు పంపిణీ చేయాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

మహమ్మద్ అబ్దుల్‌సత్తార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో "సికిందరాబాద్ ఆటోరిక్షా కార్మిక సంగం" పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసారు.

ఈ క్రిందివారు సంగ కార్యవర్గానికి ఎన్నికైనారు.

శ్రీ యు టు లు జి. ఎం. అంజయ్య (అధ్యక్షుడు) మహమ్మద్ అబ్దుల్‌సత్తార్ (ఉపాధ్యక్షుడు) షేక్‌చంద్, సయ్యద్ ముజఫర్‌హుసేన్, (ప్రధాన కార్యదర్శులు) సయ్యద్ ఇక్బాల్, జి. గోపాల్ (ఆర్గనైజింగ్ కార్యదర్శులు) పి.అంజయ్య (కోశాధికారి)

రైల్వేలలో విక్రయించే ఆహారంపై లోక్‌సభ సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబరు 27 (పి.టి.ఐ)

రైల్వేలలో సరఫరాచేసే ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండటం లేదని నిన్న పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు.

రైల్వేమంత్రి ఎల్.ఎన్. మిశ్రా రైల్వేలలో ఆహార పదార్థాల విక్రయ శాలలు లాభసాటిగా పనిచేయని స్థలాలలో డిపార్టుమెంటల్‌గా ఆహార పదార్థాల విక్రయ ఏర్పాట్లు కొనసాగించాలేలేదు తాము అలోచిస్తున్నామని తెలిపారు.

రైల్వేలలో విక్రయించే ఆహార పదార్థాలు పార్లమెంటు భవనంలో రైల్వేవారు నడిపే పలహార శాలలోని తినుబండారాల వలె నాణ్యంగా ఉండేట్టు చేయడానికి వాని ధరలను పెంచాలని ఎస్.ఎం. బెనర్జీ లేసిన సూచనను మిశ్రా అంగీకరించలేదు.

పయాణీకులు ఎక్కువరేట్లను చెల్లించలేని అందువల్ల నష్టంగా నడిచే కోట డిపార్టుమెంటల్ కాంటీన్‌లను తగ్గించి వేయడం తగునని మిశ్రా అన్నారు

వివిధ రైల్వేస్టేషన్‌లలోని రైళ్ళలోను ఆహార పదార్థాల సరఫరాను పర్యవేక్షించడానికి రైల్వేల వినియోగదారుల సహాయ కమిటీలను నియోగించాలని ఎన్. ఎస్. మహాపాత్ర చేసిన సూచనను రైల్వేల ఉపమంత్రి భూటాసింగ్ నిరాకరించారు.

రైల్వేల వినియోగదారుల సహాయ కమిటీలు కేవలం సలహా సంస్థలు మాత్రమే నని రైల్వే శాఖ పరంగా జరిగే తనిఖీ పద్ధతి సవ్యంగా ఉన్నదని మంత్రిఅన్నారు.

రైల్వేలలో తినుబండారాల సరఫరా సర్వదా చెడుగానే ఉంటుందని పలహార శాలల సలహా సంస్థలో మహిళలకు ప్రాతినిధ్యం ఇవ్వడం తగునని శ్రీమతి మాయారే సూచించారు. ఈ సూచనను మంత్రి భూటాసింగ్ అంగీకరించారు.

రైల్వేలలో లభించే తేనీరు కేవలం వేడి నీరుగా మాత్రమే ఉంటున్నదని శ్రీమతి సహోదరబాయ్ ఫిర్యాదు చేశారు.

రైల్వేలలో సరఫరాచేసే తినుబండారాల నాణ్యతను పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నామని ప్రయాణంలోలభించే ఆహార పదార్థాల నాణ్యతకు పరిమితులుంటాయని సభ్యులు గ్రహించాలని భూటాసింగ్ అన్నారు.

కొత్త ఉపమంత్రి అయిన భూటాసింగ్ ప్రశ్నలు సమయానికి బాగా అయత్తమై వచ్చి సమాధానాలు ఇచ్చినందుకు స్పీకర్ ప్రశంసించారు.

ఆందోళనలవల్ల రైల్వేలకు 2 కోట్ల 28 లక్షలు నష్టం

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి. టి. ఐ)

ఈ సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు విధ్వంసక చర్యలు ఆందోళనలవల్ల రైల్వేలకు 2 కోట్ల 38 లక్షలు నష్టం వచ్చినదని రైల్వే ఉపమంత్రి శ్రీ భూటాసింగ్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

ఫిలిమ్ ఎగుమతుల కార్పొరేషన్ మూసివేతకు యోచన

లోక్‌సభలో గుజ్రాల్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి.టి.ఐ)

భారత చలనచిత్రాల ఎగుమతి కార్పొరేషన్, ప్రయోగాత్మకంగా విజయవంతం కానందువల్ల దానిని మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని సమాచార మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోక్‌సభలో చెప్పారు

జాతీయ చలనచిత్రాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుచేసి, చలనచిత్రాల ఎగుమతికూడా దాని చేపట్టే కార్యక్రమంలో భాగంగా చేయాలని యోచిస్తున్నట్టు మంత్రిచెప్పారు. శ్రీ సి. కె. చంద్రప్ప ప్రశ్నకు సమాధానంగా మంత్రి అలా చెప్పారు.

శ్రీ సమీమ్‌అహమ్మద్ సమీమ్ ప్రశ్నకు సమాధానంచెబుతూ చలనచిత్రాల ఎగుమతి సంస్థ గత వ్యవహారాలు, వ్యాపార లావాదేవీలపై దర్యాప్తు జరిపిన అధికారి ప్రాథమిక నివేదికలో, సంబంధిత మంత్రిత్వ శాఖలు మూడూ సహకరించకపోవడం వల్లనే కార్పొరేషన్ సరిగా పని చేయలేకపోయినదనిమాజీ చైర్మన్ శ్రీ ఎ. ఎం. తారిఖ్ చేసిన ప్రకటనను త్రోసిపుచ్చలేదని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

దర్యాప్తు అధికారి నివేదిక శ్రీ తారిఖ్ ప్రకటనకు పరస్పర విరుద్ధంగా ఉన్నదని మంత్రి చెప్పారు.

పదవీ విరమణచేస్తున్న చైర్మన్ సూచనపై యీ దర్యాప్తునకు ఉత్తర్వుచేసారు.

దర్యాప్తు అధికారి నివేదిక పరిశీలించిన తరువాత తదుపరి చర్యలనుగూర్చి నిర్ణయించగలమని శ్రీ గుజ్రాల్ అన్నారు.

21 కళాచిత్రాలను దేశంనుండి దొంగరవాణా చేస్తుంగా పట్టుకున్నారని, యీ దొంగరవాణాలో ప్రభుత్వాధికారులకు సంబంధంలేదని ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా శ్రీ ఎస్. పి. వర్మ మూలప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ దొంగరవాణాలో ఎవరికి సంబంధమున్నదో చెప్పాలని శ్రీ వర్మ పట్టుపట్టగా మామూలు స్మగ్లింగ్‌లో ఇది భాగమని దాని నిరోధానికి ప్రభుత్వం చర్య గైకొంటున్నదని మంత్రి చెప్పారు.

శ్రద్ధితంగా సమాధానం చెప్పాలని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రభృతులు పట్టుపట్టగా యీ ప్రశ్నకు సమాధానాన్ని రెవిన్యూ ఇంటలిజెన్స్ మంత్రిత్వశాఖను అడగాలన్నారు.

బ్రిటన్‌నుండి "బాబీ" చిత్రాన్ని దక్షిణాఫ్రికాకు స్మగ్లింగ్ చేసినట్టు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. కలర్ ప్రోసెసింగ్ పేరిట ఈ చిత్రం ప్రింట్లను బ్రిటన్ తీసుకువెళ్ళారని ఆయన చెప్పారు.

ఈవ్యవహారాన్ని రెవిన్యూ ఇంటలిజెన్స్ విభాగానికి నివేదించామని వారు దర్యాప్తు జరుపుతున్నారని మంత్రి చెప్పారు.

"బాబీ" ప్రింట్లను ఆస్ట్రేలియాకు అక్రమ రవాణా చేసినట్టు ప్రభుత్వం దృష్టికి రాగానే ఒక అధికారిని కాబూల్‌పంపి, ఆ ప్రింట్లను జప్తుచేసేటట్టు ఆఫ్గన్ ప్రభుత్వానికి సత్వరం చెప్పించామని మంత్రి అన్నారు.

థిల్లాన్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

పి జి. మావలంకర్ మాట్లాడుతూమంత్రులు గత సమావేశంలోనూ, ప్రస్తుత సమావేశంలోనూ ఇచ్చిన హామీలు అమలు జరిగాయా లేదా అని చూడవలసిన బాధ్యత స్పీకర్‌కు ఉన్నదన్నారు న్యాయ శాఖ మంత్రి శ్రీ గోఖలే చేసిన ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ వ్యవహారంలో నేరాలకు సంబంధించిన విషయమేకాక కొన్ని రాజకీయ, పార్లమెంటరీ అంశాలు, నైతిక అంశాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ విషయాలను పరిశీలించడానికి పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని గురించిన సమాచారాన్ని సభకు ఇవ్వరాదని మూర్ఖంగా పట్టుదల పట్టి కూర్చున్నట్లయితే సభకు దానిని రాబట్టుకొనే అధికారం ఉందనీ, రాజకీయ వ్యవహారాలన్నీందని గురించి తెలుసుకొనే హక్కు పార్లమెంటుకు వుందనీ అన్నారు.

బీహార్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన

ప్రజలు తెలిపేసట్టు సర్వోదయ మండలి కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 27

బీహార్‌లో జయప్రకాశ్‌నారాయణ్‌నాయకత్వాన జరిగే శాంతియుత ప్రజాఉద్యమాన్ని అణచివేస్తుండటం మూక ఉమ్మడిగా అరెస్టులు జరుపుతుండటంపై నిరసన తెలుపడానికి సర్వసేవా సంఘం ఇచ్చిన పిలుపును అనుసరించి విద్యార్థులు పాఠశాలలు కళాశాలకు ఈ నెల 28 నహాజరు కాలేదు హైదరాబాద్ విజయవాడ తదితర జిల్లా కేంద్రాలలో బహిరంగ సభలు జరిపారని ప్రధానికి టెలిగ్రాముల ద్వారా తమ ఆక్షేపణ తెలిపారని రాష్ట్ర సర్వోదయ మండలి కార్యదర్శి ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేశారు.

జనవరి 26న పంచాయత్ రాజ్ రజతోత్సవాలు

హజారీబాగ్ నవంబర్ 27 (పి. టి. ఐ)

జనవరి 26 న దేశవ్యాప్తంగా పంచాయత్‌రాజ్ రజతోత్సవాలు జరుగుతాయి.

జనవరి 26 న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ప్రతిగ్రామానికి రోడ్డు, మంచినీటి సౌకర్యం, పంచాయత్ భవన్, విద్యుచ్ఛక్తి నేదృపు నీటి సౌకర్యాన్ని 22 అంశాల కార్యక్రమం క్రింద కల్పిస్తారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి అవసరమైన వివరాలను సేకరిస్తారు. అఖిల భారత పంచాయత్ పరిషత్ అధ్యక్షులు లాల్‌సింగ్‌త్యాగి ఈ సమాచారాన్ని తెలిపారు.

ప్రైవేట్ విద్యాసంస్థల పాత్రపై చర్చాగోష్ఠి

సికింద్రాబాద్, నవంబర్ 27

"పట్టణాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ విద్యాప్రచారంలో ప్రయివేట్ విద్యాసంస్థల పాత్ర" అను అంశంపై వచ్చేనెల 6వ తేదీ వారంలో ఇక్కడ రాష్ట్రస్థాయిలో చర్చాగోష్ఠి జరుగుతుంది.

'యునెస్కో' ఇంటర్నేషనల్ సంస్థ, దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రయివేటు స్కూల్ పాలక సంస్థ పాలకవర్గం సంయుక్తంగా ఈ సెమినార్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

పతినిధులను పంపదలచుకున్న ప్రయివేటు విద్యాసంస్థలు తాము ప్రతిపాదించదలచుకున్న తీర్మానాలతో సహా సమాచారాన్ని మల్కాజిగిరి దుర్గాబాయి అప్పర్ ప్రయివేటు స్కూలు చిరునామా పైకార్యదర్శి శ్రీ ఎల్. జి. హరి

ఆఫీస్ ఆఫ్ ది జనరల్ మేనేజరు,
గవర్నమెంట్ డిస్టిలరీస్, నారాయణగూడ
హైదరాబాదు, (ఆం.ప్ర)

నిఆర్ నెం. 1548/88/ఎ2
తేదీ 28-11-1974

షార్ట్ టెండరు ప్రకటన

నిజామాబాద్‌జిల్లా (ఆం.ప్ర), కామారెడ్డి తాలూకా, కామారెడ్డిలో ప్రభుత్వ డిస్టిలరీలో గల ఫుమారు 550 ఎం.టి.ల కోలెడస్ట్/ముక్కలను (అంతకు తక్కువగాని లేదా ఎంతగానైనా) అమ్మకానికి సంబంధించి సీలు చేయబడిన టెండరు అహ్వానింపబడుచున్న వి.రేటును. ఎం.టి కి పేర్కొనాలి కోలెడస్ట్ అమ్మకంపై సేల్స్‌టాక్స్ నిబంధనల ప్రకారం సేకరింపబడును.

సీలువేయబడిన టెండర్లను జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీ, నారాయణగూడ చిరునామాకు 13-12-1974 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లు పంపాలి. టెండర్లు బోర్డ్ ఆఫ్ రెవెన్యూ (ఎక్సైజ్) వారిచే టెండర్లు లేదా వారి ఆమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరువబడి ఖాయం చేయబడును.

రు. 500/-ల ధరావతు పైకాన్ని జనరల్ మేనేజరు, గవర్నమెంట్ డిస్టిలరీ, నారాయణగూడ, పేరిట బ్యాంక్ డ్రాఫ్ట్‌గా టెండరు వెంట జతపర్చాలి. బ్యాంకు డ్రాఫ్ట్ వెంటలేకుండా వచ్చిన టెండర్లు తిరస్కరింపబడును

ఎట్టి కారణం లేకుండా టెండర్లను ఆంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు హక్కు జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీ, నారాయణగూడ, లేదా బోర్డ్ ఆఫ్ రెవెన్యూ (ఎక్సైజ్) ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాదుకు గలదు

టెండరుదార్లు పనిచేయు ఏ రోజునైనా గవర్నమెంట్ డిస్టిలరీ, కామారెడ్డి, కామారెడ్డి తాలూకా, నిజామాబాదు జిల్లా వద్ద కోలెడస్ట్/పీసులను తనిఖీచేసుకోవచ్చును. వారు తమ టెండర్లను కామారెడ్డిలో గల ప్రభుత్వ డిస్టిలరీవద్ద కోలెడస్ట్/పీసెస్‌ను తనిఖీ చేసినపిదప మాత్రమే అంద జేయాలి

గెలుపొందిన టెండరుదారు బోర్డ్ ఆఫ్ రెవెన్యూ (ఎక్సైజ్)చే అంగీకరింపబడిన పూర్తి టెండరు పైకాన్ని ఒక వారంలోగా చెల్లించిన తదుపరి మాత్రమే కోల్ డస్ట్/పీసెస్ డెలివరీని తీసుకొనివెళ్ళాలి లేనిచో ఏరావతుపైకం స్వాధీనం చేసుకోబడును. గెలుపొందిన టెండరుదారు కామారెడ్డిలో డిస్టిలరీవద్ద లోడింగ్ ఛార్జీలను తానే భరించాల్సివుంటుంది.

గెలుపొందని టెండరుదారుకు అతని ఏరావతుపైకం (బ్యాంక్ డ్రాఫ్ట్‌లో), అతని టెండరు అంగీకరింపబడలేదని బోర్డ్ ఆఫ్ రెవెన్యూ (ఎక్సైజ్) నుండి సమాచారం అందిన తదుపరి వాపసు చేయబడును. గెలుపొందిన టెండరుదారుకు అతని ధరావతుపైకం జనరల్ మేనేజర్‌కు అతనికాయిలిన్నీ చెల్లించినపిదప వాపసు చేయబడును.

జనరల్ మేనేజర్
గవర్నమెంటు డిస్టిలరీస్, హైదరాబాదు

(DIPR-776/74)

30న నగరంలో ఆంధ్ర సిబ్బంది సమన్వయ సమితి సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27

ఆంధ్రసిబ్బంది సమన్వయ సమితి కార్యవర్గం ఈ నెల 30న వచ్చేనెల ఒకటవతేదీన ఇక్కడ సమావేశ మవుతుంది

ఆరు సూత్రాల పథకంక్రింద రూపొందే సర్వీసుల్ని ప్రాంతీయకరణ పథకంగురించి సమావేశంలో చర్చిస్తారు.

సమావేశానికి హాజరు కావలసిందిగా ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ. జగదీశ్వర రావు ఒక ప్రకటనలో ఆంధ్ర సిబ్బంది సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు విజ్ఞప్తి చేసారు

నోటీసు

మహారాజశ్రీ డిస్ట్రిక్టు మునసబుకోరు సుల్తానాబాద్, (కరీంనగర్ డిస్ట్రిక్ట్)
ఒ.ఎస్. నెం. 66/72
ది ఎగ్జిక్యూటివ్ అథారిటి
గ్రామపంచాయతీ, పెద్దపల్లి ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
.. ..వాది
జవహర్ ఆయిల్ మిల్లు,
మేనేజింగ్ పార్టనర్ ద్వారా
తోట హరియ్య వగైరా
.....ప్రతివాదులు

(1 2) తుల్జాబాయి భర్త హరినారాయణ్ సింగ్, వయస్సు 45 పెద్దపల్లి, (1 3) కొలిక రాజుబాయి భర్త రాములు, వయస్సు 45 పెద్దపల్లి, (1 5) ఆకులలక్ష్మి భర్త లచ్చయ్య వయస్సు 50 పెద్దపల్లి, (1 7) తోట సత్య నారాయణ తండ్రి బ్రదినారాయణ వయస్సు 45 పెద్దపల్లి, (1 8) దేవేందర్‌సింగ్ తండ్రి తులసీదాస్ వయస్సు 20 పెద్దపల్లి, (1 9) సరోజినీబాయి భర్త తులసీదాస్ వయస్సు 35 పెదపల్లి, (1 10) ఆవునూరి లింగయ్య వయస్సు 60 పెద్దపల్లి, (1 12) కోలేటి నాగలింగం వయస్సు 50 పెద్దపల్లి, (1 18) చిద్రాల వీరయ్య, వయస్సు 45 పెద్దపల్లి, (1 14) మహ్మద్ అలీముద్దీన్ వయస్సు 50 పెద్దపల్లి.

ఇందుమూలముగా మీకు తెల్యజేయున దేమనగా పైదావాలో మీకు యింతవరకు ఎన్నో పర్యాయములు సమన్లు పంపించినా కూడా అన్‌సర్వ్‌డ్‌గా వాపసు వచ్చాయి. పైదావాలో కాయిదా తేది 16-12-1974 రోజున మీయొక్క హాజరుకై యుండి. కావున మీరు పై తేదీరోజు ఉదయము 11 గంటలకు పైకోర్టులో మీరు స్వయముగానైనా లేక ప్లీడరుద్వారానైనా హాజరు కాగలరు. హాజరు కాని పక్షములో మీ పరోక్షముగా తీర్మానించబడును

"కోర్టువారి అనుమతితో"
ఇ. ఆగారెడ్డి,
బి.ఏ.ఎల్.ఎల్ బి., క్లర్క్
సుల్తానాబాద్ 505195

(R-5524)

సాంఘికార్థిక తదితర రంగాల్లో మౌలికమార్పులకై ప్రజాఉద్యమం

వివిధ శాస్త్రాలకు వ్యాపింప చేయడానికై జయప్రకాశ్ నాయకత్వాన కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి టి.ఐ)

సంపూర్ణ విప్లవ"నికి దారితీసేటుగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, విద్యారంగాలలో మౌలికమైన మార్పుల సాధనకోసం సాగే ప్రజా ఉద్యమాన్ని వివిధ శాస్త్రాలకు వ్యాపింప చేయాలని జయప్రకాశ్ ఏర్పాటుచేసిన కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సమావేశంలో నిన్న ఇక్కడ నిర్ణయం జరిగింది.

దేశంలోని వివిధ రాష్ట్రాలలో సాగే "ప్రజా పోరాటా"న్ని సమన్వయీకృతమైన పద్ధతిలో నిర్వహించడానికి ముందుకు తీసుకు పోవడానికి వీలుగా జాతీయ స్థాయిలో శ్రీ జయప్రకాశ్ అధ్యక్షతన సమన్వయ సమితికూడా ఏర్పాటుఅయింది.

రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన ప్రతిపక్ష పార్టీల నాయకుల సమావేశంలోని చర్చాసరళినిబట్టి సాంఘికార్థిక పునర్నిర్మాణానికి దేశపట్టవలసినకార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం సర్వోదయ నాయకుని ఆధ్వర్యాన ఒక కమిటీని ఏర్పాటు చేయాలనికూడా నిర్ణయించారు

జనసంఘ్, ప్రతిపక్ష కాంగ్రెస్, సోషలిస్టుపార్టీ, భారతీయ లోక్‌దళ్, ఆర్.ఎస్.పి., డి ఎమ్.కె., అకాలీదళ్, సర్వోదయ నాయకులు, కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తలు జర్నలిస్టులు, పార్లమెంటులోని ఇండిపెండెంటు సభ్యులూ ఆ సమావేశానికి హాజరైనారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన బీహార్ విద్యార్థులు, ప్రజా పోరాట సమితి ఆ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాన్ని ఆసమావేశం పూర్తిగా బలపరచింది. ఆపోరాటానికి ఆర్థిక సహాయం అందజేయగలమనీ, వివిధ రాష్ట్రాలనుండి వలంటీర్లను పంపగలమనీ ఆ సమావేశం హామీ ఇచ్చింది.

"ప్రజా వ్యతిరేకమైనవనీ, విధానాలను" మార్చుకొనేటు కేంద్ర ప్రభుత్వంపైఒత్తిడి తెచ్చే నిమిత్తం "పార్లమెంటుకు బ్రహ్మాండమైన ప్రజాయాత్ర" జరిపించి, ప్రజల తరపున కోర్కెలపత్రం సమర్పించాలని నిర్ణయించారు.

బీహార్ ఉద్యమమూ, అంతకుముందు జరిగిన గుజరాత్ ఉద్యమమూ ఏదోకదానిగా వచ్చినవి కావనీ, "నిరంతర దుర్పరిపాలన" ఫలితంగా ప్రజాస్వామ్యంలో వెలకొన్న నిరాశా నిస్పృహలకు, ఆగ్రహానికి, ఆ పద్ధతులు సూచనలని ఆ సమావేశం అమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

అయితే, విధానసభ రద్దుఅనేది సర్వవ్యాపితమైన పోరాట నినాదంగా వుండజాలదని ఆ తీర్మానంలో స్పష్టం చేసారు.

"అవినీతికీ, అసమర్థతకూ ఆలవాలమైన మంత్రివర్గం ఏదైనా రాష్ట్రంలో వున్నప్పుడు, పరిస్థితిని బట్టి ఆ విధానాన్ని చేపట్టవచ్చు"నని తీర్మానంలో పేర్కొన్నారు.

"పోరాట పరిస్థితిలో ఉండగా విపరణాత్మకమైన సాంఘికార్థిక కార్యక్రమాన్ని రూపొందించడం సాధ్యంకాదనీ, అయితే, మొత్తంమీద ఆ కార్యక్రమం గాంధేయపథ పరిధిలో ఉంటుందనేది స్పష్ట"మని కూడా ఆ సమావేశం స్పష్టం చేసింది.

ఇచ్చితమైన సాంఘికార్థిక కార్యక్రమాన్ని రూపొందించాలని అంతకుముందు వర్షసందర్భంలో జనసంఘ్ నాయకుడు శ్రీ వాజపేయి కోరారు

ఐదేళ్లలో నిరక్షరాస్యత నిర్మూలన, ఆర్థిక వికేంద్రీకరణ, వ్యవసాయాభివృద్ధి, భూమిపై సమస్థాయిలో యాజమాన్యం, గృహ, గ్రామీణ పరిశ్రమల విస్తరణ, ప్రాంతీయస్థాయి ప్రణాళిక, అభివృద్ధి మొదలైనవి సాంఘికార్థిక కార్యక్రమలక్ష్యాలుగా ఉంటాయని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

సమన్వయ సంగంలో యీ క్రిందివారు కూడా ఉన్నారు.

శ్రీయుతులు వాజపేయి, నానాజీ దేశ్‌ముఖ్ (జ. సం) అశోక్‌మెహతా, ఎస్.ఎస్. మిశ్రా (ప్ర కాం) జార్జి ఫెర్నాండెజ్, సురేంద్రమోహన్ (సోష) పీలూ మోడీ, రాజ్‌నారాయణ్ (బి.ఎల్ డి) త్రిదిబ్‌చౌధరి, ఉత్తీన్‌చక్రవర్తి (ఆర్ ఎస్. పి), ప్రకాశ్‌సింగ్‌బాదల్ (అకాలీదళ్), సిద్ధరాజ్‌దఢ్ఢా, నారాయణ్‌దేశాయ్ (సర్వోదయ).

శ్రీయుతులు ఎస్.ఎమ్. జోషి, జె. బి కృపలానీ, కర్పూరిఠాకూర్, పి జి. మావ్లంకర్, శ్రీమతి సరళాబాదరిల్‌ను కమిటీ సభ్యులుగా చైర్మన్ నామినేటు చేసారు.

మరికొంతమందిని కోఆప్ట్ చేసుకునే అధికారం చైర్మన్‌కు ఉంటుంది.

విచారణ సంఘం

రైల్వేమంత్రి ఎల్. ఎన్. మిశ్రాకు, హర్యానా ముఖ్యమంత్రి బన్సీలాల్‌కు వ్యతిరేకంగా షట్చివ ఆరోపణలపై విచారణకు ప్రజాస్వామిక వ్యవస్థ పరిరక్షణ పౌరసమితి ద్విసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

సుప్రీమ్‌కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కె సుబ్బారావు, వుత్తర ప్రదేశ్ మాజీ అడ్వకేటు జనరల్ జగదీశ్ స్వరూప్ ఆకమిషన్ సభ్యులు.

వారిపై వచ్చిన ఆరోపణల తర్యాన్నవకు ప్రభుత్వం అదేపనిగా సరాకరిస్తున్నందున ఆ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు శ్రీ జయప్రకాశ్ తెల్పారు.

రాజకీయ పార్టీలు విధిగా జమాఖర్చులు వ్రాయాలని సిఫార్సు

ఎన్నికల సంస్కరణపై కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పిటిఐ)

ఎన్నికల సంస్కరణలపై సిఫార్సులు అమలు చేయడానికిగాను శ్రీ జయప్రకాశ్ నారాయణ నియమించిన సంగం, గుర్తింపబడిన రాజకీయ పార్టీలన్నీ ఖచ్చితమైన, పూర్తి జమాఖర్చులను వ్రాయాలని చట్టరీత్యా నిర్దేశించాలని, ఆదాయం ఎక్కడి నుండి వచ్చినది, ఖర్చు వివరాలు కూడా వ్రాయాలని సిఫార్సు చేసినది,

ఎన్నికల కమిషన్ నామినేట్ చేసిన చార్టెడ్ అకౌంటెంట్లు ఈ జమా ఖర్చులను ఆడిట్ చేయాలని కూడా కమిటీ తాత్కాలిక నివేదికలో సిఫార్సు చేసినది. అభ్యర్థి ఎన్నికపై రాజకీయ పార్టీ చేసినవ్యయాన్ని కూడా అభ్యర్థి ఎన్నికల వ్యయంలో చేర్చాలని, అభ్యర్థుల ఎన్నికల వ్యయం పరిమితిని రెట్టింపు చేయాలని కూడా సిఫార్సు చేసారు.

పార్లమెంటరీ ఎన్నికల విషయంలో అభ్యర్థుల డిపాజిట్ మొత్తాన్ని ఐదువందల నుండి రెండు వేల వరకు పెంచాలని, అలాగే శాసనసభల ఎన్నికలకు అభ్యర్థుల డిపాజిట్ మొత్తాన్ని 250నుండి వెయ్యి రూపాయలకు పెంచాలనికూడా సిఫార్సుచేసారు.

రాజకీయ పార్టీకి, రాజకీయ ప్రయోజనాలకు ఇచ్చే విరాళాలు వెయ్యి రూపాయల వరకు అదాయంపన్ను చట్టం కింద మినహాయింపు ఇవ్వాలనికూడా సిఫార్సు చేసారు.

కంపెనీ విరాళాలను చట్టబద్ధం చెయ్యడంవల్ల రహస్యంగా విరాళాలు ఇవ్వడాన్ని అరికట్టగలమనిచెప్పలేమని, కాబట్టి ప్రస్తుతంఉన్న ఆంక్షలకొనసాగాలనిఅన్నారు

ఎన్నికల పసారాంకై రాజకీయ పార్టీలకు తగు సమయం కేటాయించాలని, ఎన్నికల దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని పోటర్ల జాబితావంటివి ప్రభుత్వ వ్యయంపై ముద్రించి, అభ్యర్థులకు ఇవ్వడం వంటి సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో కాజ్యాంగంలోని నిబంధనలను పాటించాలని కూడా సిఫార్సు చేసారు

ప్రధాని, సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపక్ష నాయకునితో కూడిన సంగం సిఫార్సుపై రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌ను నియమించాలని కూడా సూచించారు.

వస్త్రాలధరలు తగ్గించాలని మిల్లులకు సలహా

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి టి. ఐ)

జవుళి పరిశ్రమ ప్రతినిధులతో జరిపిన చర్చలలో వస్త్రాల ధరలు కనీసం 25శాతమన్నా తగ్గించి విక్రయించాలని సలహా ఇచ్చామని వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

జవుళి మిల్లులు 20 శాతందాకా తగ్గింపు ధరలకు వస్త్రాలు విక్రయిస్తున్నట్లు నివేదికలు అందాయని కూడా ఆయన చెప్పారు.

పాకిస్తాన్ ఓటమి కారణాలపై నివేదిక

న్యూఢిల్లీ, నవంబర్ 27 [పి టి ఐ]

1971లో "పాకిస్తాన్ ఓటమి"కి కారణాలపై పాకిస్తాన్ సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తులు జరిపిన విచారణ నివేదికను మొన్న రావల్పిండిలో పాక్ ప్రధాని భుట్టోకు సమర్పించారు

ఈ నివేదికలోని అంశాలను గురించి అధికారికంగా ఎట్టి ప్రకటన చేయలేదు అయితే బి బి సి పేర్కొన్న పాక్ ప్రభుత్వ ప్రకటనలో రాజకీయ, సైనిక, నైతిక, అంతర్జాతీయ కారణాలెన్నో కలసి ఒక్కసారిగా ఈ విపరిణామానికి దారి తీసినట్టు చెప్పారు

ఉబ్బసమునకు మూలిక

రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ రాజకీయ మరియు సాంఘిక నాయకుడు కీ.శే శ్రీ శంభునాథ్ మనుమడు శ్రీ కేశవ్‌మోహన్ లాల్ చే ఉబ్బసాన్ని నివారించే మూలికలు (పేదవారికి) పంచబడుచున్నవి ఈమూలిక శ్రీశంభునాథ్‌కు ఒకసన్యాసిచే ఇవ్వబడినది. మరియు 40 సంవత్సరాలకుపైగా ఉచితంగా వీరిచే పంచిపెటబడుచున్నది. నిస్వార్థపూరితమగు వీరి సేవకు ప్రభుత్వం పెన్షనుకూడా మంజూరుచేసినది. కానివీరు యీ కార్యక్రమం తన మనుమనికి అప్పగించి సన్యాసి అయినారు. ఇప్పుడు వీరి మనుమడు యీ కార్యాన్ని అలాగే కొనసాగిస్తూ యీపుణ్యకార్యానికి దయార్ద్రులగు ధనవంతులందరూ సహాయము చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. దీర్ఘకాలవ్యాధిగ్రస్తులతోసహా ఉబ్బసంతో బాధపడే పెక్కుమంది యీ మూలికను మూడు వర్షాయిలు పుచ్చుకొని నివారణను పొందారు. వ్యాధిగ్రస్తులు యీ మూలికకై ఇంగ్లీషులో దిగువపేరునామాకు వ్రాయండి

శ్రీ కేశవ మోహన్ లాల్
పి. బి. నెం 11468, కలకత్తా

నేడు 2 ఆటలు 6-30, 9-30
రేపటి (29-11-74) నుండి ఆదివారం (8-12-74) వ తేది వరకు
రోజూ 3 ఆటలు 3-00, 6-30, 9-30
నేడే చూడండి
"బాంబే సర్కస్"
హైదరాబాదు గోషామహల్ గ్రౌండ్‌లో
ఫోను: 57400
అడ్మిషన్ రేట్లు స్పెషల్ రు 5/- మొదటి తరగతి రు 3-50 రెండవ తరగతి రు 2-50 గ్యాలరీ రు 1-50
3 మరియు 10 సంవత్సరాల పిల్లలకు రు. 3-50, రు 2-50, రు. 1-50 రు 1/- మాత్రమే
అడ్వాన్స్ బుకింగ్
రోజూ ఉదయం 9-00 నుండి రాత్రి 9-00 గంటల వరకు రు 5/- మరియు రు. 2-50/- తరగతులకు మాత్రమే అన్నితరగతులలో స్త్రీలకు ప్రత్యేక బుకింగ్ ఏర్పాటు గలదు
గ్యాలరీలో స్త్రీలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు గలదు
కారు పార్కింగ్ సౌకర్యాలు గలవు
(IZRA)

తగ్గింపు రేట్లపై ఎక్సర్‌సైజ్ నోటు పుస్తకాల అమ్మకం:

బోనఫైడ్ విద్యార్థులు తమ సంస్థల ప్రధాన అధికారి నుండి పొందిన తగ్గింపు టోకెను చూపించి ఎక్సర్‌సైజ్ పుస్తకాలలో తమకు కావలసిన దానిని కొనుగోలు చేయవచ్చును.

డీలర్లకు మరియు విద్యా సంస్థల ప్రధాన అధికారులకు రాష్ట్ర స్థాయి కమిటి ద్వారా భారత ప్రభుత్వంచే నిర్ణయింపబడిన రేట్లపై ప్రత్యేక డిస్కౌంటు అనుమతింపబడును

100 పేజీల నోటుబుక్	అన్‌బౌండ్	—	50 పైసలు
100 పేజీల నోటుబుక్	బౌండ్	—	60 పైసలు
200 పేజీల నోటుబుక్	బౌండ్	—	100 పైసలు

కుషాల్ చంద్ ప్రైవేట్ లిమిటెడ్
సింధ్వి భవన్, తిలక్‌రోడ్, హైదరాబాదు
డిస్ట్రిబ్యూటర్లు:- ది సిర్‌పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్
సిర్‌పూర్, కాగజ్‌నగర్

ఇరాస్మిక్
పట్టు అంచు బ్లేడు



తక్కువ ఏ మాత్రం అనాకర్షపర్చదు
గడ్డాన్ని ఏ మాత్రం మిగల్చదు

చాలా బాగా గడ్డం గీయటం కోసం - ఇరాస్మిక్.

లింబాస్.ESB 12-140 B

ఎయిర్‌మెన్‌ల రిక్రూట్‌మెంట్

ఎలక్ట్రిషియను మరియు రాడార్ మెకానిక్స్ (గ్రూప్ i) ఇతర టెక్నికల్ ట్రేడ్‌లు (గ్రూప్ ii) మరియు నాన్-టెక్నికల్ ట్రేడులలో (గ్రూప్ iii నుండి v) ఎయిర్‌మెన్‌గా తగిన పురుష అభ్యర్థులను ఎన్నుకొనుటకు 8-12-74వ తేదీ ఉదయం 8-00 గంటలకు ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ కార్యాలయము, (బోయినపల్లి దగ్గర), హైదరాబాదు-500019 వద్ద రిక్రూట్‌మెంట్ జరుగును అర్హత:- ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందివుండాలి. వయస్సు i) గ్రూప్ I :- 22-11-52 మరియు 22-11-56 మధ్య జన్మించిన అభ్యర్థులు మాత్రమే అర్హులు గ్రూప్ II :- 15-5-55 మరియు 15-11-58 మధ్య జన్మించిన అభ్యర్థులు మాత్రమే అర్హులు విద్యా యోగ్యతలు:- (i) ఎలక్ట్రిషియన్స్ గ్రూప్ I :- కనీసం రాష్ట్ర పాలిటెక్నిక్ నుండి II వ తరగతి డిప్లొమా లేదా కేంద్రప్రభుత్వం దిగువ సబార్డినేటు సర్వీసులలో రిక్రూట్‌మెంట్‌కై భారతప్రభుత్వంచే గుర్తింపబడిన బిటిఐ నుండి II వ తరగతి నేషనల్ అప్రెంటిస్ కోర్సు సర్టిఫికెట్-డిప్లొమా సర్టిఫికేట్ ఎల్ఇఇ మాత్రమే అవుండాలి. (ii) రాడార్ మెకానిక్స్ గ్రూప్ i) :- ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జెక్టుగా టెలి కమ్యూనికేషన్/రేడియో/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా టెలి కమ్యూనికేషన్ ఇంజనీర్ల (ఇండియా) గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియెట్ పరీక్ష. (iii) ఇతర టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ ట్రేడులు - మెడిక్ లేదా దానికి సమానమైనది. టెక్నికల్ ట్రేడులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలు ముఖ్యమైయున్నవి. ఇంగ్లీషులో మంచి జ్ఞానము, వ్రాయుట, మాట్లాడుట అన్ని ట్రేడులకు ముఖ్యమైయున్నవి. కనీస శరీర దార్ఢ్యత - (i) ఎత్తు:- ఎమ్‌టిడి ట్రేడు 165-10 సెం.మీ. ఐ ఎ. ఎఫ్/పి 175 సెం.మీ టిటిఐ 167-64 సెం మీ మరియు ఇతర ట్రేడులకు 152-40 సెం.మీ. (ii) బరువు.- 47-67 కి.గ్రా. (iii) ఛాతీ - 76-20 సెం.మీ శ్వాససీల్చినపుడు 81-28 సెం మీ. వరకు పొడిగింప బడవచ్చును. దృష్టి, వినుట మరియు సామాన్య ఆరోగ్యం సామాన్య స్థాయిలో వుండాలి చెవులు గుబిలిలేకుండా శుభ్రంగా వుండాలి జీతం - శిక్షణకాలంలో (ఎ) గ్రూప్ I కినెలకుమొ తం ఎమాల్యుమెంట్లు రు. 270/- శిక్షణ తదుపరి నెలకు రు 400/-లు మరియు వరుసవారీగా మాస్టర్ వారంట్ ఆఫీసర్ ర్యాంక్ వరకు ప్రమోషన్‌తో నెలకు రు, 900/-. (బి) గ్రూప్ II నుండి V వరకు శిక్షణకాలంలో నెలకు మొ త్తంఎమాల్యుమెంట్లు రు 190/- మరియు 270/-ల మధ్య (ఎలాట్ చేయబడిన ట్రేడు మరియు గ్రూపు నాధారంగా) మరియు శిక్షణ తదుపరి నెలకు రు 300/-ల మరియు 350/-లు మరియు వరుసవారీగా మాస్టరు వారంట్ ఆఫీసరువరకు ప్రమోషనుతో నెలకు రు. 800/-లు మరియు రు.850/- మధ్య(ఎలాట్ చేయబడిన ట్రేడు మరియు గ్రూపునాధారంగా)అంతేగాక శిక్షణ కాలంలోనూ మరియు ఆతరువాత సంతృప్తికరమైన ప్రవర్తన, ప్రారంభంలో దుస్తులు మరియు మెడికల్, ఆటలు వగైరాఏర్పాట్లు వుంటాయి కావలసిన సర్టిఫికెట్లు:- (ఎ) ఒరిజినల్ విద్యాబోర్డు/మెడిక్/ఎస్ఎస్సి/హైఎస్ఎస్సి/ఎస్ఎస్ఎల్‌సి సర్టిఫికెటు మరియు మార్కుల షీట్లు/మార్కుల మెమొరాండం. పొవిజనల్ సర్టిఫికేట్లు మరియు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్లు అంగీకరింపబడవు.(బి) ఒరిజినల్ డిప్లొమా సర్టిఫికేట్/బిటిఐ అభ్యర్థులకు నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికేట్ లేదా బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియేటు పరీక్ష ఉత్తీర్ణులైనట్లు సర్టిఫికేటు లేదా టెలికమ్యూనికేషన్స్ ఇంజనీర్స్ (ఇండియా) గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్‌మీడియేట్ పరీక్ష ఉత్తీర్ణులైనట్లు సర్టిఫికేటు. (సి) గత ఆరు మాసాలలో గజెటెడ్ ఆఫీసర్/హెడ్మాస్టర్/ప్రిన్సిపాల్ సంతకంతో ఇవ్వబడిన నడత సర్టిఫికేటు. గమనిక.- గతంలో ఒకసారి పరీక్షింపబడి ఎన్నుకొనబడని అభ్యర్థులు నాలుగునెలు పూర్తయినపిదపే తిరిగి హాజరుకావచ్చును అభ్యర్థులు తమ స్వంతఖర్చుపై 6 నుండి 8 రోజులు బసచేయుటకు సిద్ధపడివుండాలి. అభ్యర్థులు పరీక్షలో వ్రాయడానికి పౌంటెన్ పెన్నులు మరియు ప్యాడు తెచ్చుకోవాలి.

DAVP 682(296)/74

పల్లెప్రాంతాల్లో అలాంటి ఇలాంటి వస్తువులు పనికిరావు



కారణాలు ఒక్కటి కాదు అనేకం:

● క్రాంప్టన్ కపల్డ్ పంపుసెట్టు చాలా బలమైనది ఆకారంలో చిన్నది, బరువు తక్కువ. అందుకే, అటాయిటా తీసుకు వెళ్ళడానికీ, బిగించడానికీ ఎంతో వీలు.

● హైడ్రాలిక్ బేలన్సింగ్ వలన క్రాంప్టన్ కపల్డ్ పంపుసెట్టు యితర పంపుసెట్టుకన్న ఎక్కువ కాలం పనిచేస్తుంది

● క్రాంప్టన్ పంపుసెట్టు విశేషంగా తయారుచేయబడటం వలన, లోపలికి గాలి కారబడదు అందుకే యిది యితర పంపులకన్న సమర్థవంతంగా పనిచేస్తుంది.

● క్రాంప్టన్ పంపుసెట్టు యొక్క హైడ్రాలిక్ మరియు యాంత్రికమైన 'ఎఫిసియన్సీ' చాలా ఎక్కువైనది కావటం వలన, విద్యుత్తుపెన్న అయ్యే ఖర్చు తగ్గుతుంది.

అదే విధంగా క్రాంప్టన్ స్టార్టర్‌లో కూడా చాలా ఉపయోగాలూ, సద్గుపాయాలూ ఉన్నాయి. కేవలం క్రాంప్టన్ స్టార్టర్‌లో మాత్రమే, లోపలే 'సింగిల్ పేజింగ్ ప్రివెంటర్' ఉంది. అందువలన క్రాంప్టన్ స్టార్టర్ యొక్క ఖరీదు మిగతా కంపెనీల స్టార్టర్లకన్న ఎంతో తక్కువ. పోల్చేరు 'హార్స్ పవర్'గల మోటర్లకు వాడటం కోసం, కేవలం క్రాంప్టన్ స్టార్టరు యొక్క 'హీటర్ ఎలిమెంట్' మార్చితే చాలు. కాని యితర స్టార్టర్లకు అయితే 'రిలే'ని పూర్తిగా మార్చవలసి ఉంటుంది. అంటే మీకు మళ్ళీ పొదుపు అన్నమాట ఇదిగాక క్రాంప్టన్ స్టార్టర్‌లో 'అమిటర్'ను లోపలి భాగంగా బిగించవచ్చును చాలా ఇతర స్టార్టర్లలో యీ పీలు ఉండదు.





ఇంకా ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, ప్రతి క్రాంప్టన్ మిషనుతోబాటు మీకు లభించే క్రాంప్టన్ గ్రీవ్స్ వారి విశేషమైన అమ్మకం-తర్వాత-సేవా పొకర్యం. అసమానమైన పనితనం. దీర్ఘకాలపు అనుభవం.

వ్యవసాయదారుడి అవసరాలు వ్యవసాయదారుడికి తెలుసు, లేదా—

క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్

పల్లెప్రాంతాల్లో క్రాంప్టన్ లాంటి వస్తువులు కావాలి
అది కపల్డ్ పంపుసెట్టు అయినా
లేక స్టార్టరు అయినా

UKA-Hi-3.73 TEL

అమ్మకం

సికింద్రాబాదు, చెస్టర్ఫీల్డ్, క్లాక్‌టవర్ జంక్షన్ మెయిన్‌రోడ్డుపై పట్టణంమధ్యలో గల ఒక విశాలమైన బంగళా అమ్మబడును. వ్యాపారానికి మరియు నివాసానికి సౌకర్యవంతమైనది. సంప్రదించండి:- మెకర్జీ, 78 ఎ/8, రెడ్‌క్రాస్‌రోడ్, సికింద్రాబాదు-బ్రోకర్లు అవసరంలేదు.

(R-6579)

ఈ యేడు వరదలవల్ల 378 మంది మృతి

న్యూఢిల్లీ, నవంబర్ 27 (పి.టి.ఐ)

1974 సంవత్సరంలో దేశంలో వరదలలో 378 మంది మరణించారని. సుమారు 34001 లక్షల విలువ పంట నష్టమైనదని వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే భూసంస్కరణల అమలు సాధ్యం

విధులను విస్మరిస్తే చర్యగైకొంటామని సిబ్బందికి రెవెన్యూమంత్రి నర్సారెడ్డి హెచ్చరిక

మహబూబ్‌నగర్, నవంబర్ 27

ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే భూసంస్కరణలుగానీ, ప్రభుత్వం తలపెట్టిన ఇతర కార్యక్రమాలుగానీ సక్రమంగా అమలు చేయడం సాధ్యమవుతుందని రెవెన్యూ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి అన్నారు.

శ్రీ నర్సారెడ్డి సోమవారంనాడు ఇక్కడ జిల్లా నిర్మాణ కార్యకర్తల సదస్సులో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. మాజీ మంత్రి శ్రీ పి. హనుమంతరావు ఈసమావేశానికి అధ్యక్షత వహించారు

గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్మాణ కార్యకర్తల సంగం ఈ జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యమాన్ని శ్రీ నర్సారెడ్డి ప్రశంసిస్తూ ప్రజలకు తమ హక్కులేవో తెలిసినప్పుడే వారు ప్రభుత్వ సిబ్బందిచేత పనులు చేయించుకోగలుగుతారని అన్నారు. "మంత్రి మహేంద్రనాథ్, ఆయన సహచరులు ఈ సంగం ద్వారా నిర్వహిస్తున్న ఉద్యమంవల్ల ప్రజలలో చలనం వచ్చిందనీ ప్రభుత్వాధికారులపై ఒత్తిడిచేసి వారు తమ పనులు చేసేట్టు చేయాలంటే ఇటువంటి ఉద్యమం అవసరం"అని ఆయన అన్నారు.

"ఈ సంచలనం మిగతా జిల్లాల్లో కూడా రావాలి. ఈ చైతన్యం లేకపోతే వ్యక్తులు మారుతారు కాని దోపిడీపోదు"

హరిజనులు, పేదరైతులు తమకు జరిగిన అన్యాయాలు ప్రభుత్వాధికారుల ఉపేక్షాభావం, ప్రభుత్వ కార్యాలయాలలో జాప్యం గురించి విన్నవించుకున్నా సమర్పించిన వందలాది దరఖాస్తుల విషయం ప్రస్తావించి శ్రీ నరసారెడ్డి ప్రభుత్వాధికారుల మనస్తత్వం, పద్ధతులు మారాలనీ లేకపోతే దోదావధర్మంచేస్తున్నట్టు భావించరాదనీ, అది తమ విధ్యుక్తధర్మమనే విషయం గుర్తించాలనీ పరిస్థితి ఇలాగే కొనసాగితే గట్టిచర్యలు గైకొనవలసివస్తుందనీ అన్నారు.

పేదలకు భూముల పంపిణీ రెండు మూడు నెలల్లో పూర్తిచేస్తామని రెవెన్యూ మంత్రి ప్రకటించారు. కేవలం భూమి ఇచ్చినంత మాత్రాన సరిపోదనే విషయం ప్రభుత్వానికి తెలుసుననీ, వారికి రుణాలు అందేట్టుచూస్తామనీ సహకారరంగంలో ఉన్న పెట్టుబడిలో 80 శాతం ఇలాంటి రైతులతరుపున రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ ఆయన అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోతున్న గ్రామాల ప్రజలకు నష్టపరిహారం త్వరగా చెల్లించాలన్న అభ్యర్థననురెవిన్యూ మంత్రి ప్రస్తావించి ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల విషయం పూర్తిగా తేలిన తరువాత ఈ నష్టపరిహారం విషయం ఆలోచించడం సాధ్యమవుతుందని స్పష్టం చేసారు.

మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ మహేంద్రనాథ్ తాము నిర్మాణ కార్యకర్తల సంగాన్ని స్థాపించిననాటి పరిస్థితులను వివరిస్తూ కాంగ్రెస్ తాను చేసిన వాగ్దానాలు అమలుచేసి చూపాలంటే ఇటువంటి ఉద్యమాలే శరణ్యమని అన్నారు. "ఈ సంగం ఎందుకని విమర్శించే వారున్నారు. అయితే వారు తామే ఇటువంటి కార్యక్రమానికి పూనుకుంటే వారి నాయకత్వాన మేము పని చేస్తాము" అని శ్రీ మహేంద్రనాథ్ ప్రకటించారు

"జాతీయం దెబ్బతింటున్నది- మిగతా కార్యక్రమాలన్నింటి ముఖ్యంగా అవినీతిని నిర్మూలించి నైతికస్థాయి పెంచడానికి కృషిసల్పడమే ఈ సంగం లక్ష్యం"అని మార్కెటింగ్‌మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ప్రకటించినప్పుడు సభికులలో కొందరు "జయ ప్రకాశ్ జిందాబాద్"అని నినాదాలు చేసారు. ఆయన దీనికి సమాధానమిస్తూ జయప్రకాశ్ పర్చిల్లాలని కోరేవారితో ఎట్టి పేచీఉండబోదనీ తాను కూడా అదే కోరుతున్నామని అన్నారు అయితే జయప్రకాశ్‌ను అడ్డంగా పెట్టుకొని తాము లాభం చేసుకోవడానికి రంగంలోకిదిగిన అభివృద్ధి నిరోధకులను, అవినీతిపరులను సహించటం జరుగదని అన్నారు.

విధానపరిషత్‌సభ్యుడు శ్రీ రామదేవ రెడ్డి, శాసనసభ్యుడు శ్రీ నర్సప్ప నిర్మాణ కార్యకర్తల సంగం ప్రధానకార్యదర్శి శ్రీ రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ సేటు ప్రసంగించారు

ఈ జిల్లాలో కాంగ్రెస్ విధానాలను అమలు చేయకుండా అడ్డువస్తున్న ఇదే పార్టీలోని శక్తులను గురించి జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ భీమయ్య హెచ్చరించారు

వివిధ తాలూకాలకు చెందిన నిర్మాణ కార్యకర్తల సంగాల అధ్యక్షకార్యదర్శులు తమ తాలూకాలలో ప్రజా సమస్యలను వివరిస్తూ మంత్రులకు వినతి పత్రాలు సమర్పించారు

రెవెన్యూ మంత్రి శ్రీ పి నర్సారెడ్డి అంతకుముందు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పార్టీ చేసిన వాగ్దానాలను ఇప్పుడయినా అమలు చేయకపోతే పార్టీకే కాదు మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకే ప్రమాదం కలుగుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను గురించి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని పైరవీలతో సరిపెట్టుకునే పద్ధతిని విరమించుకోవాలని హితవు చెప్పారు

ప్రజల మనస్తత్వంలో మార్పుతీసుకొని

చిలీతో మెక్సికో సంబంధాల రద్దు

మెక్సికోసిటీ, నవంబర్ 27 (ఎ ఎఫ్‌పి)

చిలీతో మెక్సికో నిన్న దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకున్నది సాంటియాగోలోని తమ దౌత్యాధికారినీ, ఇతర సిబ్బందినీ స్వదేశానికి రావలసిందని ఉత్తర్వు జేసారు.

ఎనిమిది మంది హత్య కేసులో నిందితునిపై చార్జిషీటు దాఖలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 27

హైదరాబాద్ జిల్లాలో పలువురిని హత్య చేసినాడనే ఆరోపణపై అరెస్టు చేసిన మాదిగ బుచ్చయ్యపై చార్జిషీటు దాఖలు చేసారు

హైదరాబాద్ జిల్లాలోని చికాబాద్ పర్గి తదితర స్థలాలలో ఇతను ఎనిమిది మందిని చంపినట్టు ఆరోపణలున్నాయి హైదరాబాద్ వెస్ట్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటు మహ్మద్‌గౌస్ ముషీరాబాద్ జైలులో నిందితుని గుర్తింపు పరేడ్‌ను జరిపించారు.

ప్రకటన

ఇరు పర్మిట్లు, రిజిస్టర్డు పోస్టు ఎఆనాలెడ్జిద్వారా వారి ఇంటి చిరునామాలకు ఇవ్వబడుచున్నవని ఆపరేటర్ల దరికి తెలియ జేయడమైనది వారు పర్మిట్ల రెలివరీని వారి ప్రదేశాలలోనే పొందవలెను. వారు ఎక్కడికైనా వెళ్ళాలని అభిలషించే సంతర్భంలో వారు ఇతరుల వ్యక్తిని నియమించి పర్మిట్ రెలివరీని పొందవచ్చును.

టైర్లు లభ్యమగును

825 × 20 900 × 20 మరియు 1100 × 20

టైర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, హైదరాబాదువారు పై సైజుల టైర్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు 900 × 20 సైజులకు బుక్ చేసుకొన్నట్టి ఆపరేటర్లు ఇప్పుడు 825 × 20 సైజుల టైర్లను కూడా అడుగవచ్చును 1000 × 20 సైజులకు బుక్ చేసుకొన్నట్టి ఆపరేటర్లు ఇప్పుడు 900 × 20 మరియు 1100 × 20 సైజుల టైర్ల కొరకు అడగవచ్చును

సెక్రటరీ

హైదరాబాదు టైర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్

యుగోస్లావియా 'జోజా ప్లెహాలోవిక్' నృత్యబృందం

రవీంద్రభారతిలో

1974 డిసెంబరు 1, 2 తేదీలలో సాయంత్రం 6.30 గంటలకు

అద్వితీయమైన జానపద నృత్య ప్రదర్శన టికెట్ల ద్వారా ప్రవేశం

రేట్లు:- రు. 10, రు. 5, రు 3.

1974 నవంబరు 28 నుండి దిగువ ప్రదేశాలలో అమ్మబడుతాయి:

1. రాష్ట్ర సమాచార కేంద్రం
   గృహకల్ప ఆవరణ
   ముక్తర్‌ఖాన్‌హోర్డు, హైదరాబాదు,
   ఉ. 9.00 గంటల నుండి సా. 7.00 గంటల వరకు
2. రవీంద్రభారతి
   1974 డిసెంబరు 1, 2, తేదీలు
   ఉ 11.00 గంటల నుండి

(DIPRAH 765/74)

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయము

సికింద్రాబాదు డివిజన్

టెండరు నెం: 13

తిరుగు తెల్పిన పనులకు ఎం. సి. హెచ్. లో రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి 13-12-1974 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానింప బడుతున్నవి. వీలయినచో టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3.15 గంటలకు తెరువబడును. దరావతు పైకాన్ని మున్సిపల్ ట్రెజరీలో 11-12-1974వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల వరకు చెల్లించ వచ్చును.

టెండరు డాక్యుమెంట్లు జరీదుకు రొక్కం రసీదులతో పాటుగా దరఖాస్తులు 2-12-1974 వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల వరకు అంగీకరింపబడును. టెండరు షెడ్యూళ్లను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి 10-12-74 వ తేదీన మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల మధ్య పొందవచ్చును.

ఎట్టి కారణంతూపకుండా ఏ టెండరు లేదా అన్ని టెండర్లను అంగీకరించుట కాంపిటెంట్ అథారిటీకి హక్కుగలదు.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావతు పైకం	టెండరు డాక్యుమెంటు జరీదు	పూర్తి చేయుటకు గడువు
		రు.	రు.	
1.	సికింద్రాబాదులో ఆర్. డబ్ల్యు. ఎస్. పథకం దిగువ పద్మారావునగరు కాలనీలో జోన్ 'సి' లో 10", 8" (7"), 6", 5" మరియు 4" వ్యాసం వాటర్ మెయిన్స్ వేయుటకు, కాయింటింగ్‌కు మరియు టెస్టింగ్ పనికి డబుల్ ప్లాంజర్ స్లూస్ వాల్వులతో సహా ఎ. సి. ప్రెజర్ పైపులకు సి. ఐ. స్పెషల్స్ సరఫరా మరియు డెలివరీ.	1,215/-	5.15	1 నెల
2.	జోన్ 'డి' మరియు డి. 2లో ఆర్. డబ్ల్యు. ఎస్. పథకం దిగువ టైర్ హైడెంట్స్ సరఫరా మరియు డెలివరీ	725/-	5.15	-డిటో-
3.	ఆర్. డబ్ల్యు. ఎస్. పథకం దిగువ హుస్సేన్‌సాగర్ పంప్‌హౌస్ వద్ద 80 హెచ్. పి పంప్‌సెట్లకు సక్షన్ మరియు డెలివరీ కనెక్షన్‌లకు సి. ఐ. స్పెషల్స్ సరఫరా మరియు డెలివరీ	550-/	5.15	1 నెల
4.	ఆర్. డబ్ల్యు. ఎస్. పథకం దిగువ స్పెషల్స్‌తో 24" వ్యాసం ట్రంక్ మెయిన్‌పై 24" వ్యాసం స్లూస్ వాల్వ్ సరఫరా మరియు డెలివరీ	890/-	5.15	-డిటో-
5.	మున్సిపల్ ఆఫీసు భవనానికి ఫైర్‌వుడ్, కోల్ మరియు కిరోసిన్ సరఫరా	415/-	5.15	-డిటో-
6.	జోన్ 'ఎ' లో రామగోపాల్‌పేటలో 8" వ్యాసం జి. ఐ. పైప్‌లైన్ వేయుట.	285/-	5.15	-డిటో-
7.	ఎ. సి. ప్రెజర్ పైపులకు తగిన 4" వ్యాసం ఎ. సి. ప్రెజర్ పైప్‌లు మరియు సి. ఐ. ఐ. ఎస్. ఎస్, 'బి' తరగతి స్పెషల్స్ సరఫరా మరియు డెలివరీ	150/-	5.15	-డిటో-
8.	మెహిది బావి ప్రాంతంలో 4" వ్యాసం ఆర్. సి. సి. మెయిన్ సరఫరా, వేయుట మరియు జాయింటింగ్‌కు	115/-	5.15	-డిటో-
9.	ఎస్. డి స్టోర్స్ ఎం. సి. హెచ్. వెనుక జి. ఎల్. ఎస్. కాంపౌండ్ లోపల సి. సి రోడ్డువేయుట మరియు లోపల క్రొత్త సీటింగ్ స్టాండ్స్ స్థాపించుటకు	115/-	5.15	-డిటో-
10.	1974-75 సంవత్సరానికి ఎం.సి హెచ్. సికింద్రాబాదు డివిజన్‌లో అటల్ మెటీరియల్ సరఫరాకు (టెండరు వెంట కావలసిన కాంపిల్. మెటీరియల్‌ను పంపవలెను)	240/-	5.15	-డిటో-

అడిషనల్ సిటీ ఇంజనీరు
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాదు డివిజన్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of The Deccan Chronicle Press, 16, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nanda-gopal L.M.E.E. Editor Gora Sastry.

విజయ్ మీ కోసమే!

అసాధారణమైన అభిరుచిగల వారిని కూడ సంతృప్తి పరచగల సిగరెట్. బ్లెండులోను రుచిలోను జయించింది. విజయ్ మీది. ఎల్లప్పుడూ మీదే విజయం.

విజయ్
స్పెషల్ సిగరెట్లు

అసాధారణమైన ఆదరణ చేయబడిన అతికతమ చిల్లర ధర (స్థానిక పన్నుల అనుసారం)

విఎస్‌టి తయారీ

CHVS-124-194 TL

ఆకాశవాణి

శుక్రవారం, నవంబర్ 29

హైదరాబాద్-ఎ

ఉ: ప్రసారము 1

6.00 వందేమాతరం 6.02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 మా కథమతావళి 6.45 పొలం పనులు 6.55 జంత్రిసమ్మేళనం 7.15 గాంధీమార్గము 7.25 సంగీతసుధ 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 చిత్రసీమ 8.20 నేతిత్రీరామశర్మ 9.00 సంస్కృతములో వార్తలు 9.10 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ: ప్రసారము 2

12.05 నేతి శ్రీరామశర్మ 12.20 హిందీ పాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.25 పాడిపంట 1.30 తరుణీమండలి: శ్రీల కార్యక్రమము 1.59 వాతావరణ సూచన 2.10 ప్రసార సమాప్తి

సా: ప్రసారము 3

5.30 షేక్‌సుభాన్ సాహెబ్: కారినెట్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఊరూలో వార్తలు (హైదరాబాద్, కడప మాత్రం) 6.25 సాంఘిక వచనములు 6.30 మందారమాల 6.55 మాటామంతి 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి (విజయవాడ నుండి రిలే) 7.40 రేడియోసమాచారం 7.45 చిత్రసీమ 8.15 చిత్రగీతాలు 8.30 లలిత సంగీతం 8.45 పిరికివాడు 9.15 లయవిన్యాసం 9.20 దక్షిణ ప్రాంత సంగీతకచేరి 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ఉ: ప్రసారము 1

6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 ఈశ్వరఅల్లా తేరేనామ్ యువవాణి: 7.05 కర్ణాటక సంగీతం 7.20 నవ్వులు పువ్వులు 7.30 చిత్రసీమ 7.50 రేడియో కళాశాల 8.10 సుగం సంగీత్ 8.25 ఎల్లిగానే 9.00 శరణ్‌రాణి: సరోద్ 9.30 ప్రసార సమాప్తి

మ: ప్రసారము 2

1.45 కార్యసంగీత్ 3.00 రాగవైవిధ్య 2.20 ఎల్లిగానే 2.30 గజల్స్ 3.02 ప్రసారసమాప్తి

సా: ప్రసారము 3

యువవాణి: 5.30 కర్ణాటక సంగీతం 5.45 ఊరూలో కార్యక్రమము 6.40 చైతన్యస్రవంతి 7.05 లలితసంగీతం 7.20 కల్పవల్లి 8.05 మరాటీ కార్యక్రమము 9.00 శరణ్‌రాణి: సరోద్ 9.30 వింగ్ (ఊరూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి

janata bazzar

వినియోగదార్ల ప్రయోజనార్థం మరోసారి

NOW

28-11-74వ తేదీ నుండి పరిమిత గడువుకు

10% నుండి 40% వరకు ఆఫ్-సీజన్ డిస్కౌంట్

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లు లభించే సమయంలోనే అన్నీ సమకూర్చుకోండి!

సమయం మించిపోకముందే త్వరపడండి!

Handlooms, Textiles, Sarees	upto	10%	discount
CUT-PIECES	"	40%	"
Foot wear	"	25%	"
Opticals	"	25%	"
Kishco Cutlery	"	20%	"
Domestic appliances	"	10%	"
Calico Mills Mosquito nets	"	10%	"
Household Linen, Bedsheets, Pillow cases, Towels etc.	"	10%	"
Imitation jewellery and Bangles at special counter	"	25%	"
Cosmetics (selected items)	"	5%	"

Janata fast-colour Printed Sarees 5M in attractive shades. Rs. 16/20 nett. only as long as stocks last.

janata bazzar RAMPALLI STATION ROAD, HYDERABAD-500001.